# జర్నలిస్ట్ డైరీ

తెలుగు దినపత్రిక






సంపుటి :12 సంచిక :323 ఆదివారం 26-7-2026 పేజీలు:8 వెల:3 https://www.epaperjournalistdiary.com/


## విద్యార్థుల పోరాటానికి సెల్యూట్..



- వారికి ప్రధాని క్షమాపణ చెప్పాలి
- మోడీ ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన సమయం వచ్చింది
- ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, తమ భవిష్యత్తును యువతే కాపాడింది
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలు

2లో

## శ్రేయస్ ఖాతాలో తొలి సిరీస్



- రెండో టీ20లోనూ జింబాబ్వేపై టీమిండియా ఘన విజయం
- ఇషాన్ కిషన్ 81, తిలక్ వర్మ 60తో పరుగుల వరద
- బ్యాటింగ్‌లో దుమ్మురేపిన భారత్.. 219 పరుగుల భారీ స్కోరు
- భారత బౌలర్ల ధాటికి 129 పరుగులకే కుప్పకూలిన జింబాబ్వే
- అభిషేక్, ప్రిన్స్, యష్ ఠాకూర్ బౌలింగ్ మాయాజాలం
- మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0తో సిరీస్ కైవసం
- ఆరంభంలో తడబడినా ఇషాన్-తిలక్ భాగస్వామ్యంతో పుంజుకున్న భారత్
- టీ20లో యువ ఆటగాళ్ల సత్తా.. జింబాబ్వేకు తప్పని ఓటమి
- 219 పరుగుల లక్ష్యం ముందు తేలిపోయిన ఆతిథ్య జట్టు

2లో



## లక్ష్యాలకు తగ్గట్లుగా ఆదాయం రాబట్టాలి

- ఆర్థిక ప్రగతికి అదనపు నిధుల సమీకరణే కీలకం
- లీకేజీల అరికట్టడంపై అధికారులు కఠినంగా వ్యవహరించాలి
- ప్రభుత్వ భూముల గుర్తింపు, ల్యాండ్ పూలింగ్‌పై ప్రత్యేక దృష్టి
- అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలి
- రిసోర్స్ మొబిలైజేషన్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్
: రాష్ట్ర ఆర్థిక ప్రగతిని పరుగులు పెట్టించేలా, బడ్జెట్ అవసరాలకు అనుగుణంగా అదనపు ఆదాయ వనరులను సమకూర్చుకోవడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, లక్ష్యాలకు తగ్గట్లుగా ఆదాయం రాబట్టాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఆయన అధ్యక్షతన 'ఆదాయ వనరుల సమీకరణ మంత్రివర్గ ఉపసంఘం' (రిసోర్స్ మొబిలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ) ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కమిటీ సభ్యులు, ఐటీ-పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. అదనపు ఆదాయ మార్గాల అన్వేషణ, వివిధ శాఖల ప్రగతిపై అధికారులతో లోతుగా మంత్రులు సమీక్షించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించనున్న బడ్జెట్ అంచనాలకు అనుగుణంగా నిధుల సమీకరణ జరగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

-మిగతా 2 లో

## ధర్మేంద్ర ప్రధాన్

# రాజీనామా

### కాక్రోచ్‌ల ఆందోళనకు తలవంచిన కేంద్ర విద్యామంత్రి



ప్రధానికి రాజీనామా లేఖ

- యువత ఆకాంక్షల మేరకు తప్పుకుంటున్నానని ప్రకటన
- దేశ విద్రోహ శక్తులకు అవకాశం ఇవ్వకూడదనే ఈ నిర్ణయమని వివరణ
- నీట్ పేపర్ లీక్‌పై మొదటిరోజే సీబీఐ విచారణకు ఆదేశించానని స్పష్టీకరణ
- రాజీనామా లేఖలో భావోద్వేగ వ్యాఖ్యలు
- రాజీనామాను ఆమోదించిన రాష్ట్రపతి
- ప్రహ్లాద్ జోషికి అదనపు బాధ్యతలు
- ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ కార్యకర్తల సంబరాలు
- అప్రతిష్టగా మారిన కొందరి అత్యుత్సాహం
- పోలీసులపై రాళ్లదాడి
- మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్‌కు హైకమాండ్ పిలుపు

2లో

దేశవ్యాప్తంగా నీట్ పేపర్ లీక్, పరీక్షల అక్రమాలపై కొనసాగుతున్న ఆందోళనల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్ర మోదీకి సమర్పించిన ఆయన.. దేశ యువత ఆకాంక్షలను గౌరవిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. రాజీనామా లేఖలో ధర్మేంద్ర ప్రధాన్ స్పందిస్తూ.. నాలుగు దశాబ్దాలుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యా సంస్కరణల కోసం పనిచేస్తున్నానని పేర్కొన్నారు.




## ప్రజాస్వామ్యం గెలిచింది

- విద్యార్థుల సామూహిక సంకల్పానికి విజయమని వ్యాఖ్య
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ప్రజాస్వామ్య విజయమని వెల్లడి
- శాంతియుత నిరసనలు మార్పు తీసుకురాగలవని వ్యాఖ్య
- యువత ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని పిలుపు
- నీట్ బాధిత విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్
- మృతిచెందిన విద్యార్థులకు నివాళిగా రెండు నిమిషాల మౌనం
- రాజీనామా ప్రకటనతో నిరసన ప్రాంగణంలో విద్యార్థుల సంబరాలు

న్యూఢిల్లీ :
బొద్దింకల సత్తా అందరికీ తెలిసొచ్చిందని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అన్నారు. నీట్ పేపర్ లీక్ బాధితులకు న్యాయం దక్కిందని వ్యాఖ్యానించారు. బొద్దింకలు ఒకసారి వస్తే వెళ్లగొట్టడం సాధ్యం కాదని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇది విద్యార్థుల విజయమని అన్నారు. తమని తాము బాద్‌షాలుగా భావిస్తున్న వారిని దారిలోకి తేవాల్సిన అవసరం ఉందని అన్నారు. యువత ఓట్లతోనే వారు నేడు అధికారంలో ఉన్నారన్నారు. ఎవరికీ భయపడా ల్సిన అవసరం లేదని చెప్పారు. పాలకులను అదుపులో ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా... ప్రజాస్వామ్యం, విద్యార్థులు సాధించిన విజయంగా పేర్కొన్నారు. నీట్ పేపర్ లీక్ వివాదంపై కొన్ని వారాలుగా కొనసాగిన నిరసనల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకునేలా విద్యార్థులు ఒత్తిడి తెచ్చారని అన్నారు. ప్రజాస్వామ్య విలువలకు, దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థుల సామూహిక సంకల్పానికి లభించిన విజయమని ఆయన అభివర్ణించారు. నిరంతర శాంతియుత నిరసనలు మార్పును తీసుకురాగలవని చెప్పడానికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ఒక

-మిగతా 2లో

## ట్రంప్‌నకు మరో ఎదురుదెబ్బ



2లో

## చట్టసభల్లో 'జెన్ జీ' ప్రాతినిధ్యం

# పెరగాలి

- ఆగస్టు మొదటి వారంలో అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం
- రాజీవ్, పీవీ బాటలో మరో చారిత్రక సంస్కరణ రావాలి
- ఐఏఎస్, ఐపీఎస్‌ల వలె రాజకీయాల్లోనూ 21 ఏళ్లకే అవకాశం ఇవ్వాలి
- కేంద్రంలో ఇండియా కూటమి సర్కార్‌లో విద్యా శాఖ 'జెన్ జీ' నేతకే!
- దేశ జనాభాలో 30% ఉన్న జెన్ జీకి చట్టసభల్లో 1% ప్రాతినిధ్యమూ లేదు
- విద్యార్థులపై బనాయించిన కేసులు ఎత్తేయకుంటే పార్లమెంట్‌లో పోరాటం
- జెన్ జీ పోరాటం ఆగొద్దు..ముందుకెళ్లాలి : ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి పిలుపు
- విద్యార్థులపై దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ


### అసెంబ్లీ, లోక్‌సభ పోటీ వయస్సు 21 ఏళ్లకు తగ్గించాలి

హైదరాబాద్
దేశంలోని యువతకు రాజీవ్‌గాంధీ 18 ఏండ్లకే ఓటు హక్కు కల్పించారు. స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యేందుకు వయో పరిమితిని 21 ఏండ్లుగా నిర్ణయించారు. కానీ లోక్‌సభకు 25 ఏండ్లు, రాజ్యసభకు 30 ఏండ్లు దాటితేగానీ ఎన్నిక కావడం లేదు. చట్టసభల్లో జెన్ జీ గ్రూపు వాళ్లు ?ఒక్క శాతం కూడా లేరు. జర్మనీ, యూకే లాంటి దేశాల్లో 18 ఏండ్లకే ఎంపీలు, ప్రధానమంత్రులయ్యే అవకాశముంది. అలా మన దగ్గర ఎందుకు కావొద్దు. చట్టసభల్లో పోటీచేసే వయస్సును 21 ఏండ్లకు కుదిస్తూ ఆగస్టు మొదటి వారంలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానించి కేంద్రానికి పంపుతాం' అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తెలిపారు. నీట్ ప్రశ్నా పత్రాల లీక్ కారణంగా ఆత్మహత్యలు చేసుకున్న

-మిగతా 2 లో




## జంతర్ మంతర్‌లో రాళ్లదాడి



- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ప్రకటన అనంతరం ఘటన
- గుంపును చెదరగొట్టేందుకు బాష్పవాయువు, స్వల్ప లాఠీచార్జీ
- భద్రతా సిబ్బందిపై రాళ్లు రువ్విన ఆందోళనకారులు
- తల భాగంలో గాయాలతో ఇద్దరు పోలీసులు ఆస్పత్రికి తరలింపు
- ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందన్న అధికారులు

2లో



## జెన్-జీకి సెల్యూట్..

- ప్రజల బలమే గొప్పది.. యువతకు అండగా నిలుస్తాం
- పార్టీలకు అతీతంగా సాగిన ఉద్యమం: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- యువత ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగాలి
- విద్య, ఉపాధిపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి: కేటీఆర్
- పదవుల్లో ఉన్నవారు తప్పులకు బాధ్యత వహించాలి
- జెన్-జీ పోరాటం ప్రభుత్వాలకు గుణపాఠం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్ -
పదవుల్లో ఉన్నవారికంటే ప్రజల బలమే గొప్పదని, జెన్-జీకి సెల్యూట్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కేంద్రమంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన నేపథ్యంలో స్పందించిన ఆయన.. ఎలాంటి రాజకీయ అండ లేకుండా, పార్టీలకు అతీతంగా తమకు జరిగిన అన్యాయాన్నే ఎజెండాగా చేసుకుని విద్యార్థులు సాగించిన ఉద్యమం ప్రజాస్వామ్య చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. యువత చూపిన తెగువ, ఐక్యత, పోరాట పటిమ దేశానికి స్ఫూర్తిగా నిలిచిందని కొనియాడారు. 'దేశ యువత లేవనెత్తిన ప్రశ్నలను పట్టించుకోకుండా ప్రభుత్వాలు రాజకీయాలకే పరిమితమైతే భవిష్యత్తులో ఇలాంటి ఉద్యమాలు మరింత ఉధృతమయ్యే అవకాశం ఉంది. విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన

-మిగతా 2లో



## నేటి నుంచి హైదరాబాద్‌కు వర్ష సూచన..

- పలు జిల్లాలకు భారీ హెచ్చరిక
- 26 నుంచి 31 వరకు వర్షాలు
- నగరంలో మోస్తరు వర్షపాతం నమోదయ్యే అవకాశం
- ఉత్తర, పశ్చిమ, తూర్పు తెలంగాణ జిల్లాలకు భారీ వర్ష సూచన
- రాష్ట్రవ్యాప్తంగా నైరుతి రుతుపవనాల ప్రభావం

హైదరాబాద్ -
నేటి నుంచి వర్షాలు కురవనున్నాయి. ఈ నెల 26 నుంచి 31 వరకు నగరంలో మోస్తరు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇదే సమయంలో ఉత్తర, పశ్చిమ, తూర్పు తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాతావరణ నిపుణులు వివరాల ప్రకారం, ఈ నెలాఖరు వరకు నగరంలో మోస్తరు వర్షాలు కురుస్తాయి. ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి,

-మిగతా 2 లో

# విద్యార్థుల పోరాటానికి సెల్యూట్..

**-వారికి ప్రధాని క్షమాపణ చెప్పాలి**
**-మోడీ ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన సమయం వచ్చింది**
**-ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, తమ భవిష్యత్తును యువతే కాపాడింది**
**-ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ
నీట్–జీ ప్రశ్నపత్రం లీక్ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన అనంతరం కాంగ్రెస్ అగ్రనాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నేత (ఎల్ఓపీ) రాహుల్ గాంధీ.. కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల విజయమని అన్నారు. ఇప్పుడు మోడీ ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన సమయం వచ్చిందని వ్యాఖ్యానించారు. అలాగే విద్యార్థులకు ప్రధాని మోడీ క్షమాపణ చెప్పాలనీ, నిరసనల సందర్భంగా పోలీసు హింసపై బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఓ వీడియో సందేశం ద్వారా స్పందించారు. దేశవ్యాప్తంగా నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై ఆందోళనలు నిర్వహించిన విద్యార్థులను అభినందించారు. "ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా భారత విద్యా వ్యవస్థను పునర్నిర్మించే దిశగా ఒక పెద్ద అడుగు. దేశవ్యాప్తంగా పోరాడిన ప్రతి విద్యార్థికి అభినందనలు. మిమ్మల్ని చూసి గర్విస్తున్నాం" అని ఆయన అన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడింది విద్యార్థులే

విద్యార్థుల పట్టుదల వల్లే దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, అలాగే వారి భవిష్యత్తు రక్షించబడిందని రాహుల్ గాంధీ తెలిపారు. నీట్ ప్రశ్నపత్రం లీక్‌పై విద్యార్థులు నిర్వహించిన ఉద్యమం దేశానికి ఒక గొప్ప సందేశం ఇచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో ఒక డిమాండ్ నెరవేరినప్పటికీ.. ఇంకా రెండు కీలక అంశాలు మిగిలి ఉన్నా యని రాహుల్ గాంధీ అన్నారు. దేశ యువత పట్ల గౌరవం చూపుతూ ప్రధాని మోడీ విద్యార్థులకు బహిరం గంగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## లక్ష్యాలకు తగ్గట్లుగా ఆదాయం రాబట్టాలి

(మొదటి తరువాయి)

బడ్జెట్ లక్ష్యాలను చేరుకోవడానికి అందుబాటులో ఉన్న అన్ని రకాల ఆదాయ వనరులను పూర్తి స్థాయిలో అందిపుచ్చుకోవాలన్నారు. ముందుగా నిర్దేశించుకున్న క్యాలెండర్ (టైమ్ లైన్) ప్రకారమే అన్ని శాఖల అధికారులు ఆదాయ పెంపు కోసం శ్రమించాలన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిపుష్టి కోసం అన్ని ప్రభుత్వ శాఖలు పూర్తి సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో మున్సిపల్–పట్టణాభివృద్ధి శాఖ , హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ, పరిశ్రమలు, ఎక్సైజ్, మైనింగ్, రెవెన్యూ, రవాణా, స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్, కమర్షియల్ తదితర కీలక శాఖలలో ప్రస్తుతం వనరుల పురోగతిపై ఆరా తీశారు. రాబోయే రోజుల్లో ఆయా శాఖలు సాధించాల్సిన ఆదాయ లక్ష్యాలపై అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేశారు. రాష్ట్రంలో భూముల మానిటైజేషన్, ల్యాండ్ పూలింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సబ్ కమిటీ నిర్ణయించింది. ఇందులో భాగంగా హెచ్ఎండీఏ పరిధిలోని ప్రభుత్వ భూసంపదను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు అధికారులు సిద్ధం చేసిన సమగ్ర ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. నగర పరిధిలో 'ఉప్పల్ భగాయ్' తరహాలోనే పారదర్శక విధానాలను అవలంబిస్తూ, మరిన్ని ప్రాంతాల్లో ల్యాండ్ పూలింగ్ చేపట్టేందుకు ఉన్న అవకాశాలను తక్షణమే గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి జిల్లాల వారీగా ఉన్న ప్రభుత్వ భూసంపదను గుర్తించి, ల్యాండ్ పూలింగ్ చేయడానికి ఉన్న సాధ్యాసాధ్యాలను అన్వేషించాలని ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాఫర్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ప్లానింగ్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ప్రజాస్వామ్య విజయం : ఎంపీ చామల

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భువనగిరి లోక్‌సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై స్పందిస్తూ దీనిని ప్రజాస్వామ్య విజయంగా అభివర్ణించారు. గత పార్లమెంట్ సమావేశాల నుంచే నీట్ పేపర్ లీకేజీ అంశంపై చర్చ జరగాలని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేసినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం తప్పు జరిగినట్లు అంగీకరించకుండా వ్యవహరించిందని విమర్శించారు. లక్షలాది మంది విద్యార్థులు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపట్టినా, రాహుల్ గాంధీ సైతం ప్రధాన మంత్రి నివాసం ఎదుట నిరసన వ్యక్తం చేశారని గుర్తుచేశారు.

## ప్రజాస్వామ్యం గెలిచింది

(మొదటి తరువాయి)



నిదర్శనమని అభిజీత్ దిప్కే తెలిపారు. 'ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. మీరు భయపడకపోతే, ఈ ప్రభుత్వం తలొగ్గకపోతే, మనం ఎవరితోనైనా రాజీనామా చేయించగలమని చెప్పడానికి ఇది నిదర్శనం' అని అన్నారు. అలాగే నీట్ పేపర్ లీక్ వివాదం తరువాత ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల పేర్లను దీప్కే గుర్తు చేసుకున్నారు. వారి స్మృతి కోసం రెండు నిమిషాల పాటు మౌనం పాటించాలని నిరసనకారులను కోరారు. అనంతరం ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై నిరసన ప్రాంగణంలో విద్యార్థుల సంబరాలు హోరెత్తాయి.

## ట్రంప్‌నకు మరో ఎదురుదెబ్బ

**హెచ్-1బీకి లక్ష డాలర్ల ఫీజు పిటిషన్ మళ్లీ కొట్టివేత**



నేషనల్ బ్యూరో: అమెరికాలో కొత్త హెచ్–1బీ వీసాలపై లక్ష డాలర్ల రుసుము విధించాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నానికి మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ఈ రుసుమును రద్దు చేసిన డిస్ట్రిక్ట్ కోర్టు తీర్పుపై స్టే ఇవ్వా లన్న ట్రంప్ ప్రభుత్వ అభ్యర్థనను బోస్టన్లోని ఫస్ట్ సర్క్యూట్ కోర్ట్ ఆఫ్ అప్పీల్స్ తిరస్కరించింది. కాంగ్రెస్ స్పష్టంగా అధికారం ఇవ్వకుండా ప్రభుత్వం ఇలాంటి ఆర్థిక భారాన్ని ప్రజలపై మోపలేదని న్యాయమూర్తులు స్పష్టంచేశారు. గతేడాది సెప్టెంబర్‌లో ట్రంప్ ప్రభుత్వం కొత్త హెచ్–1బీ వీసాలకు లక్ష డాలర్లు రుసుము విధిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా.. డెమోక్రాట్ పాలిత 20 రాష్ట్రాలు దీన్ని కోర్టులో సవాల్ చేశాయి. జూన్ 8న డిస్ట్రిక్ట్ జడ్జి లియో టి. సోరోకిన్ ఆ రుసుము చట్టవిరుద్ధమని తీర్పు ఇచ్చింది. ఈ తీర్పుపై స్టే కోరిన ప్రభుత్వ వాదనలతో అప్పీల్స్ కోర్టు అంగీకరించలేదు. భారత్, చైనా వంటి దేశాల నుంచి ఐటీ నిపుణులను నియమించుకోవడంలో ఈ వీసా కీలక పాత్ర పోషిస్తుండటంతో, ఈ కేసు తుది తీర్పు టెక్నాలజీ రంగంతో పాటు వేలాది విదేశీ ఉద్యోగులపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# శ్రేయస్ ఖాతాలో తొలి సిరీస్

- **రెండో టీ20లోనూ జింబాబ్వేపై టీమిండియా ఘన విజయం**
- **ఇషాన్ కిషన్ 81, తిలక్ వర్మ 60తో పరుగుల వరద**
- **బ్యాటింగ్‌లో దుమ్మురేపిన భారత్.. 219 పరుగుల భారీ స్కోరు**
- **భారత బౌలర్ల ధాటికి 129 పరుగులకే కుప్పకూలిన జింబాబ్వే**
- **అభిషేక్, ప్రిన్స్, యష్ ఠాకూర్ బౌలింగ్ మాయాజాలం**
- **మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0తో సిరీస్ కైవసం**
- **ఆరంభంలో తడబడినా ఇషాన్-తిలక్ భాగస్వామ్యంతో పుంజుకున్న భారత్**
- **టీ20లో యువ ఆటగాళ్ల సత్తా.. జింబాబ్వేకు తప్పని ఓటమి**
- **219 పరుగుల లక్ష్యం ముందు తేలిపోయిన ఆతిథ్య జట్టు**



హరారే:
ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలలో ఘోరంగా విఫలమైన టీమిండియా.. జింబాబ్వే టూర్లో మాత్రం అదరగొట్టింది. శనివారం జరిగిన రెండో టీ20లో ఆల్రౌండ్ ప్రదర్శనతో సత్తా చాటిన భారత్ 90 పరుగుల తేడాతో ఆతిథ్య జింబాబ్వేను చిత్తుగా ఓడించింది. దీంతో పాటు మరో మ్యాచ్ మిగిలుండగానే మూడు మ్యాచ్ల సిరీస్ను 2–0తో కైవసం చేసుకుంది. కెప్టెన్గా శ్రేయస్ అయ్యర్ తన ఖాతాలో తొలి సిరీస్ వేసుకున్నాడు. బ్యాటింగ్లో ఇషాన్ కిషన్ (81; 44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సర్లు), తిలక్ వర్మ (60 నాటౌట్; 29 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లు) పెను విధ్వంసం సృష్టిస్తే.. బౌలింగ్లో అభిషేక్ శర్మ (3/17), ప్రిన్స్ యాదవ్ (2/10), డెబ్యూ ఆటగాడు యష్ ఠాకూర్ (2/30) నిప్పులు చెరిగారు. దీంతో శ్రేయస్ సేన సూపర్ విక్టోరీతో సిరీస్ను సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 219 పరుగుల భారీ స్కోరు చేసింది. అనంతరం కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే.. భారత బౌలర్ల ధాటికి 17.5 ఓవర్లలో 129 పరుగులకే కుప్పకూలింది. దీంతో పాటు సిరీస్ను కూడా చేజార్చుకుంది. ఇక ఇరుజట్ల మధ్య నేడు (ఆదివారం) ఇదే వేదికపై నామమాత్రపు ఆఖరి టీ20 మ్యాచ్ జరగనుంది.

జింబాబ్వే విలవిల..

220 పరుగుల భారీ పరుగుల ఛేదనకు దిగిన ఆతిథ్య జింబాబ్వేకు భారత బౌలర్లు నిప్పులు చెరిగే బంతులతో హడలెత్తించారు. ఓపెనర్ బెన్ కరెన్ (1)ను ప్రిన్స్ యాదవ్ ఆదిలోనే షాకివ్వగా.. మరో ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్ (32; 19 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగి జింబాబ్వేకు దూకుడుగా ఆరంభాన్నిచ్చాడు. కానీ, ఈ దశలో జోరుమీదున్న బ్రియాన్ను అరంగేట్ర బౌలర్ యష్ ఠాకూర్ సూపర్ బంతితో క్లీన్ బౌల్డ్ చేసి ఆతిథ్య జట్టుకు గట్టి దెబ్బ కొట్టాడు. డియోన్ మైయర్స్ (12)ను రవి బిష్ణోయ్ క్లీన్ బౌల్డ్ చేయగా.. కెప్టెన్ సికిందర్ రజా (0)ను ప్రిన్స్ ఖాతా తెరవనీయకుండానే ఇంటిదారి చూపించాడు. ఆ వెంటనే వెస్లీ (2)ను కూడా శివమ్ దూబే పల్టీ కొట్టించడంతో జింబాబ్వే 65 స్కోరుకే సగం (5) వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో ర్యాన్ బర్ల్ (20), మరుమాని (24; 19 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) జింబాబ్వే ఇన్నింగ్స్ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. కొద్దిసేపు అద్భుతంగా పోరాడినా.. భారీ స్కోరు సాధించడంలో వీరు విఫలమయ్యారు. ఇక ఆఖరిలో అభిషేక్ శర్మ తన స్పిన్ మ్యాజిక్తో వరుసగా నెవ్‌మాన్ న్యామ్‌హురి (3), రిచర్డ్ నగరవ (1), బ్రాడ్ ఇవాన్స్ (19)లను బ్యాక్ టు బ్యాక్ అవుట్ చేసి 3 వికెట్లతో జింబాబ్వే పతనాన్ని శాసించాడు.

ఓపెనర్లు విఫలమైనా..

అంతకుముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్కు దిగిన టీమిండియాకు ఆదిలోనే గట్టి ఎదురుదెబ్బలు తగిలాయి. రైజింగ్ స్టార్ వైభవ్ సూర్యవంశీ (20; 9 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లు) దూకుడుగా ఆడినా.. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ (8) మాత్రం మరోసారి తేలిపోయాడు. దీంతో 29 స్కోరుకే ఓపెనర్ల వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న టీమిండియాను తర్వాత వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ సూపర్ బ్యాటింగ్తో ఆదుకున్నాడు. ఇతడికి కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (25; 20 బంతుల్లో 4 ఫోర్లు) మంచి సహకారం అందించాడు. అయితే వీరు మూడో వికెట్కు 66 పరుగులు జోడించిన అనంతరం బ్రియాన్ బెన్నెట్ తెలివైన బంతితో శ్రేయస్ను పెవిలియన్కి పంపాడు. ఆ తర్వాత వచ్చిన హైదరాబాద్ తిలక్ వర్మతో కలిసి ఇషాన్ మరో కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. ఇద్దరూ కూడా ఆకాశమే హద్దుగా చెలరేగడంతో మైదానంలో పరుగుల వరద పారింది. ఈ క్రమంలోనే ఇషాన్ 31 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. తిలక్ మాత్రం 23 బంతుల్లోనే అర్ధ శతకం బాదేశాడు. ఆఖరిలో ఇషాన్ (81) వెనుతిరిగినా.. తిలక్ వర్మ చివరి వరకు అజేయంగా నిలిచి కేవలం 29 బంతుల్లోనే 60 పరుగులు చేసి టీమిండియా స్కోరును రెండు వందలు దాటించాడు. ఇతర బ్యాటర్లలో రింకూ సింగ్ (12) మెరవగా.. దూబే 6 పరుగులతో అజేయంగా నిలిచాడు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

- **-ప్రధానికి రాజీనామా లేఖ**
- **- యువత ఆకాంక్షల మేరకు తప్పుకుంటున్నానని ప్రకటన**
- **- దేశ విద్రోహ శక్తులకు అవకాశం ఇవ్వకూడదనే ఈ నిర్ణయమని వివరణ**
- **- నీట్ పేపర్ లీక్‌పై మొదటిరోజే సీబీఐ విచారణకు ఆదేశించానని స్పష్టీకరణ**
- **- రాజీనామా లేఖలో భావోద్వేగ వ్యాఖ్యలు**
- **- రాజీనామాను ఆమోదించిన రాష్ట్రపతి**
- **- ప్రహ్లాద్ జోషికి అదనపు బాధ్యతలు**
- **- ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ కార్యకర్తల సంబరాలు**
- **- అప్రతిష్టగా మారిన కొందరి అత్యుత్సాహం**
- **- పోలీసులపై రాళ్లదాడి**
- **- మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్‌కు హైకమాండ్ పిలుపు**



**న్యూఢిల్లీ:**
నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతున్న నేపథ్యంలో తీవ్రవారాల వరుస కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. కేంద్ర విద్యా శాఖ మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి పంపారు. ఆ వెంటనే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ మంత్రిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రధానమంత్రి సూచన మేరకు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించినట్లు రాష్ట్రపతి కార్యాలయం ఒక అధికారిక ఉత్తర్వులో పేర్కొంది.
దీనికిముందు ధర్మేంద్ర ప్రధాన్ తన రాజీనామా నిర్ణయానికి గల కారణాలను వివరిస్తూ భావోద్వేగ లేఖ విడుదల చేశారు. ప్రజాస్వామ్యంపై ఆకాంక్షలు విశ్వాసం, యువత కలలు, ఆకాంక్షల పట్ల తనకు ఎప్పటికీ గౌరవం ఉంటుందని అన్నారు. తాను వ్యక్తిగత భేషజాలకు పోవడం లేదని, గత పది రోజులుగా జరుగుతున్న పరిణామాల తలనెంతో బాధించాయని తెలిపారు. నీట్ పేపర్ లీక్ అక్రమాలు వెలుగులోకి వచ్చిన మొదటి రోజే సీబీఐ విచారణకు ఆదేశించడం, విజయవంతంగా మళ్లీ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. భారత యువశక్తి దేశానికి బలమని, వికసిత భారత్ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. జంతర్ మంతర్‌తో పాటు దేశవ్యాప్తంగా తలెత్తిన పరిస్థితులను దేశ వ్యతిరేక శక్తులు తమ ప్రయోజనాలకు వినియోగించుకోకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. దేశ భద్రత దెబ్బతినకూడదని ఉద్దేశం, ఒక్క విద్యార్థి భవిష్యత్తు కూడా న్యాయపరమైన చిక్కుల్లో పడకూడదనే ఆలోచనతో తాను రాజీనామా నిర్ణయం తీసుకుంటున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు వివాదాలు, ఆందోళనలకు దూరంగా ఉండాలని, చదువు, కెరీర్ నిర్మాణంపై పూర్తిగా దృష్టి సారించాలని సూచించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తనపై ఉంచిన నమ్మకం, మార్గదర్శనం, నిరంతర సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. తనతో కలిసి పనిచేసిన సహచర మంత్రులు ఇతరులకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ లేదా దేశసేవకే తన తొలి ప్రాధాన్యమని, దేశ యువత ఆకాంక్షల సాధనకు తన వంతు సేవలందిస్తానని ధర్మేంద్ర ప్రధాన్ తన లేఖలో పేర్కొన్నారు. సీట్ ఆందోళనలపై తలఎత్తిన ప్రతిష్టంభనను తొలగించి సామరస్య పరిష్కారం కనుగొనేందుకు కేంద్ర మంత్రులు, సీజేఐ ప్రతినిధుల మధ్య శనివారంనాడు మూడు రౌండ్ చర్చలు జరగడానికి కొద్ది గంటల ముందు ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు.

**జెన్ జీ యువతకు అభినందనలు:** సోనామ్ వాంగ్‌చుక్
కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై సామాజిక కార్యకర్త వాంగ్‌చుక్ హర్షం వ్యక్తం చేశారు. యువత పట్టుదలతో సాధించిన విజయమిదని అన్నారు. జెన్ జీ, సీజేపీ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ లో ఆయన పోస్టు పెట్టారు. 'ఇది ప్రజాస్వామ్యం సాధించిన విజయం. శాంతి, ఓపిక, పట్టుదలల విజయం. సీజేపీ, జెన్ జీ యువతకు అభినందనలు. భయాన్ని వీడి దేశం నలుమూలల నుంచి పోరాటానికి కదలివచ్చిన పౌరులందరికి ధన్యవాదాలు. ఇప్పటివరకూ బాధ్యతాయుతమైన సమాధానం కోరాం. ఇక నుంచి సంస్కరణల వైపు సాగుదాం' అని ఆ పోస్టులో వాంగ్‌చుక్ పేర్కొన్నారు.

**ఇదే ప్రజాస్వామ్యం, ఇది విద్యార్థుల విజయం: అభిజీత్ దీప్తే**
కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. దీనిపై సీజేపీ వ్యవస్థాపకుడు స్పందిస్తూ, శాంతియుతంగా చేసే ఏ ఆందోళన అయినా లక్ష్యం సాధిస్తుందని, ఈ దేశ యువత బాధ్యతాయుతమైన వ్యూహ పోరాటంలో గెలిచారని కొనియాడారు. విద్యార్థుల పోరాటం ఫలించి వారి ఐక్యత ఏంటో తెలిసందన్నారు. 'ఇది ప్రజాస్వామ్య విజయం. ఈ విజయం విద్యార్థులందరిదీ' అని సంతోషం వ్యక్తం చేశారు. తమకు ఎలాంటి రాజకీయాలు అవసరం లేదని, తాము చేసిన డిమాండ్లలో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్ నెరవేరింది, మరో రెండు డిమాండ్లు నెరవేరాలని అన్నారు. విద్యార్థులపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులపై పెట్టిన కేసులన్నీ ఎత్తివేయాలన్నారు. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసేంత వరకూ తమ పోరాటం ఆగదని చెప్పారు.

## జెన్-జీకి సెల్యూట్..

(మొదటి తరువాయి)

సాగించాల్సిన అవసరాన్ని ఈ ఉద్యమం స్పష్టంగా చాటిచెప్పింది. పదవుల్లో ఉన్నవారు తమ నిర్ణయాలు, తప్పులకు బాధ్యత వహించాల్సిన సమయం వచ్చింది. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుణపాఠం నేర్చుకుని యువతకు అత్యంత కీలకమైన విద్య, ఉపాధిపై దృష్టిసారించి వారి ఆకాంక్షల మేరకు పాలన సాగించాల్సిన అవసరాన్ని జెన్ జీ ఉద్యమం నిరూపించింది' అని కేటీఆర్ పేర్కొన్నారు.

## నేటి నుంచి హైదరాబాద్‌కు వర్ష సూచన..

(మొదటి తరువాయి)

జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, భారత వాతావరణ శాఖ (ఐఎమ్‌డీ) హైదరాబాద్ విభాగం తెలంగాణలోని కొన్ని ప్రాంతాలకు భారీ వర్ష సూచనతో కూడిన ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అయితే, రాబోయే నాలుగు రోజుల వరకు హైదరాబాద్ నగరానికి ప్రత్యేకంగా ఎలాంటి వర్ష హెచ్చరికలు ఇవ్వలేదు. జులై 26 వరకు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని, ఆ తర్వాత అడపాదడపా వర్షాలు కురుస్తాయని ఐఎమ్‌డీ అంచనా వేసింది.

## జంతర్ మంతర్‌లో రాళ్లదాడి

(మొదటి తరువాయి)



న్యూఢిల్లీ
కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నుంచి శనివారం రాజీనామా ప్రకటన వెలువడిన కొద్దిసేపటికే జంతర్ మంతర్ వద్ద ఒక్కసారిగా రాళ్ల దాడి జరిగింది. గుంపును చెదరగొట్టేందుకు భద్రతా బలగాలు బాష్పవాయువు ప్రయోగించడంతో పాటు స్వల్ప లాఠీ చార్జీ చేశారు. ఆందోళనకారుల్లో కొందరు భద్రతా సిబ్బందిపై రాళ్లు రువ్వడంతో ఈ ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనల్లో ఇద్దరు పోలీసులకు తల భాగంలో గాయాలయ్యాయని, వారిని వెంటనే సమీపంలోని దవాఖానకు తరలించామని, ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని అధికారులు తెలిపారు.

## చట్టసభల్లో 'జెన్ జీ' ప్రాతినిధ్యం పెరగాలి

(మొదటి తరువాయి)

విద్యార్థుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ, జంతర్‌మంతర్‌లో విద్యార్థులపై లాఠీఛార్జీకి నిరసనగా శనివారం టీపీసీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజా నుంచి నెక్లెస్ రోడ్డు వరకు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీకి వేలాదిగా యువత తరలొచ్చింది. జెన్‌జీనుద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయంతోనే నూనుగు మీసాల యువకులు, సోదరీమణులు ఓటు హక్కు పొందగలిగారని చెప్పారు. పీవీనరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల్లో మేయర్లు, జడ్పీ చైర్మెన్ల వంటి పోస్టులకు ఎన్నికయ్యే వయస్సును 25 నుంచి 21 ఏండ్లకే తగ్గించారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రధానమంత్రులు తీసుకున్న నిర్ణయంతోనే యువత 18 ఏండ్లకే ఓటు వేయగలుగుతున్నారనీ, 21 ఏండ్లకే స్థానిక సంస్థల్లో పదవులు సాధించగలుగుతున్నారని తెలిపారు. 21 ఏండ్లకే ఒక సోదరీమణి తిరువనంతపురం మేయర్‌గా ఎన్నికకావడానికి నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అవకాశమే కారణమన్నారు. లోక్‌సభలో 543 మంది ఎంపీలుంటే 30 శాతంగా ఉన్న జెన్‌జీకి ఒక్క శాతం లోపే ప్రాతినిధ్యం ఉందన్నారు. వారి సమస్యలు పరిష్కారం కావాలంటే చట్ట సభల్లోనూ వారి ప్రాతినిధ్యం పెరగాలని ఆకాంక్షించారు. దేశంలో అత్యున్నతమైన సివిల్ సర్వీసుకు 21 ఏండ్లకే ఎంపికయ్యే అవకాశం ఉందని చెబుతూ...21 ఏండ్లకే శ్రీలక్ష్మి, 22 ఏండ్లకే మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన అనన్య ఐఏఎస్‌లుగా, 22 ఏండ్లకే ప్రస్తుత డీజీపీ సి.వి.ఆనంద్ ఐపీఎస్‌గా ఎంపికైన విషయాన్ని గుర్తు చేశారు. జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ కు ప్రదర్శనగా వెళ్లడం కాదు... రోడ్లపై నుంచి నేరుగా పార్లమెంట్‌లోకి వెళ్లేలా యువత ఉండాలన్నారు. 21 ఏండ్లకే లోక్‌సభకు పోటీ చేసే అవకాశముంటే సభలోనే జెన్ జీ గళాన్ని వినిపించే అవకాశముంటుందన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ నేతృత్వంలో ఏర్పాటయ్యే ప్రభుత్వంలో విద్యా శాఖ జెన్ జీ నేతకు ఇస్తామనీ, దీనిపై రాహుల్ గాంధీని, ఇండియా కూటమి నేతలను ఒప్పిస్తానని హామీనిచ్చారు. విద్యా, ఐటీ వంటి కీలకమైన శాఖలను 60, 70, 90 ఏండ్లవారికి కాకుండా 21 ఏండ్ల వారికే ఇవ్వాలనీ, తమకేం కావాలో వారికే తెలుసని అన్నారు. జెన్ జీ పోరాట పటిమను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రశంసించారు. వారు సాధించిన విజయాలను కాంగ్రెస్ పార్టీ ఖాతాలో రాసుకునే ఉద్దేశం తమకు లేదని స్పష్టం చేశారు. లాఠీలు, తూటాలకు తలవంచకుండా పోరాడి 56 అడుగుల ఛాతీ అని చెప్పుకునే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మెడలు వంచి ధర్మేంద్ర ప్రధాన్‌తో వారు రాజీనామా చేయించాగలిగారని కొనియాడారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో పోరాటం ముగిసిపోలేదన్నారు. పరీక్ష పేపర్ల లీక్‌తో చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యమం సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులపై బనాయించిన కేసులను సోమవారం లోపు ఎత్తేయకపోతే పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ, ఖర్గేల నాయకత్వంలో కాంగ్రెస్ పోరాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరికెపూడి గాంధీ, వల్లాల నవీన్ యాదవ్, శ్రీగణేష్, మల్ రెడ్డి రంగారెడ్డి, టి.రామ్మోహన్ రెడ్డి, సీపీఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సీపీఐ నేత పల్లా వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జార్ఖండ్‌లో సర్.. 6 లక్షల మంది డెడ్ ఓటర్లు




**న్యూఢిల్లీ - 25 జూలై (జర్నలిస్ట్ డైరీ) :**
జార్ఖండ్ లో ప్రత్యేక ఓటర్ల సవరణ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే సర్ లో రికార్డు నమోదు అయ్యింది. మృతి చెందిన ఆరు లక్షల ఓటర్లు.. ఓటర్ల జాబితాలో ఉన్నట్లు ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. శనివారం వరకు ఆ సంఖ్య నమోదైందన్నారు. రాంచీలో అత్యధికంగా డెడ్ ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. జూన్ 30వ తేదీన జార్ఖండ్‌లో సర్ ప్రారంభమైంది. జూలై 29 వరకు సర్ ప్రక్రియను నిర్వహించనున్నారు. బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫామ్‌లను వెరిఫై చేస్తున్నారు. రాంచీలో సుమారు 71,990 మంది డెడ్ ఓటర్లు ఉన్నట్లు తేల్చారు. ఆ తర్వాత కుంతిలో 53,885 మంది మృతిచెందిన ఓటర్లు ఉన్నట్లు గుర్తించారు. జార్ఖండ్‌లో 2.64 కోట్ల ఓటర్లు ఉన్నారు. దీంట్లో 99.58 శాతం మందిని బీఎల్వోలు చేరుకున్నట్లు తెలిసింది.

# ఇరాన్‌పై ఇప్పుడప్పుడే భారీ దాడులు ఉండవు..



**న్యూఢిల్లీ - 25 జూలై (జర్నలిస్ట్ డైరీ) :**
ఇరాన్ తో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై భారీస్థాయి మిలిటరీ ఆపరేషన్‌ను ప్రారంభించే అంశంపై తాను ఇంకా ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదన్నారు. ప్రస్తుతం అమెరికాతో చర్చల విషయంలో టెహ్రాన్ యంత్రాంగం 'చాలా తీవ్రంగా' ఆలోచిస్తోందని ఆయన చెప్పారు. ఓవల్ ఆఫీస్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. ఇరాన్‌కు రెండు మార్గాలు ఉన్నాయని ట్రంప్ చెప్పారు. ఒకటి తమతో శాంతి ఒప్పందానికి రావడం, లేదా మునుపటి కంటే తీవ్రమైన క్షిపణి దాడులను ఎదుర్కోవడమని అన్నారు. అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని మూసివేయకుండా నిరోధించేందుకే తాము గత రెండు వారాలుగా దాడులు చేస్తున్నామని, దీనికి ప్రతిగా ఇరాన్ జరిపిన దాడుల్లో నలుగురు అమెరికా సైనికులు ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. తమ సైన్యం పూర్తి సన్నద్ధతతో ఉన్నదని, కానీ ప్రస్తుతం చర్చలు సాగుతున్నందున కాబట్టి ఫలితం ఏమొస్తుందో వేచి చూస్తున్నామని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇరాన్ గనుక అణు ఆయుధాలను తయారుచేసే స్థాయికి చేరుకుంటే అది తమ సహనానికి 'రెడ్ లైన్' అవుతుందని హెచ్చరించారు. మరోవైపు ఇరాన్‌కు చైనా, రష్యా నిఘా సహకారాన్ని, ఆయుధాలను అందిస్తున్నాయన్న వార్తలను ట్రంప్ తోసిపుచ్చారు. రష్యా, చైనా అధ్యక్షులు ఇరాన్‌కు ఆయుధాలు విక్రయించబోమని తనకు హామీ ఇచ్చారని, వారి మాటపై తనకు నమ్మకముందని ట్రంప్ అన్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను ఆమోదించిన రాష్ట్రపతి..!



**న్యూఢిల్లీ - 25 జూలై (జర్నలిస్ట్ డైరీ) :**
నీట్ పేపర్ లీకేజీపై కాక్రోచ్ జనతా పార్టీ, ప్రతిపక్షాల ఉద్యమంతో మరో దారిలేక కేంద్ర విద్యా మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దాంతో, విద్యార్థి లోకం నిరసనను విరమించుకోగా.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సైతం ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆయన రాజీనామాను ఆమోదించారు. ప్రధాని నరేంద్ర మోడీ సలహా మేరకు ధర్మేంద్ర రిజైన్ లెటర్‌కు ప్రెసిండెట్ ముర్ము అమోదం తెలిపారు. దాంతో, రాజ్యాంగబద్ధంగా ఆయన మంత్రి పదవి ఊడింది. ప్రస్తుతం ప్రధాన్ ఎంపీగా మాత్రమే కొనసాగనున్నారు. జంతర్ మంతర్ వద్ద సీజేపీ ఆధ్వర్యంలో 37 రోజుల ఆందోళనకు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో ముగింపు పడింది. శనివారం సీజేపీ ప్రతినిధులతో చర్చల సందర్భంగా ప్రధాన్ రాజీనామాకు ఒకరోజు సమయం అడిగారు కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేందర్ సింగ్. ప్రధాన్ రిజైన్ చేస్తారా? లేదా వేరే శాఖకు మారుస్తారా? అనే సందేహాల నడమ ఆయన రాజీనామా చేశారు. ప్రధాని నరేంద్ర మోడీకి తన రిజైన్ లెటర్‌ను పంపించి విద్యార్థుల నిరసనలకు తెరదించారు. ప్రధాన్ లేఖను ప్రధాని.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించగా ఆమె ఆమోదించారు. తద్వారా ఆర్టికల్ 75(2) ప్రకారం కేంద్ర మంత్రి మండలి నుంచి ఆయనను తొలగించారు. అనంతరం తాత్కాలిక విద్యా మంత్రిగా ప్రహ్లాద్ జోషీని నియమించారు. క్యాబినెట్ మంత్రి అయిన జోషికి ఆమె అదనపు బాధ్యతలు అప్పగించారు.

# బ్రిటన్ సర్కారులో ముగ్గురు భారత సంతతి వ్యక్తులకు కీలక పదవులు..

**లండన్: - 25 జూలై (జర్నలిస్ట్ డైరీ) :**
బ్రిటన్ కొత్త ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన ఆండీ బర్న్‌హమ్.. తన కొత్త కేబినేట్ ను ఆవిష్కరించారు. అయితే లేబర్‌పార్టీకి చెందిన ముగ్గురు భారత సంతతి ఎంపీలకు ఆయన ప్రభుత్వంలో కీలక పదవులు దక్కాయి. ఆ జాబితాలో కనిష్క నారాయన్, సత్‌వీర్ కౌర్, హర్‌ప్రీత్ ఉప్పల్ ఉన్నారు. కనిష్క నారాయన్‌కు కేబినెట్‌లో చోటు దక్కింది. బ్రిటన్ సర్కారులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శాఖకు తొలి మంత్రిగా నియమితులయ్యారు. ఇక సత్‌వీర్ కౌర్, హర్‌ప్రీత్ ఉప్పల్.. అత్యున్నత ప్రభుత్వ హోదాలో నియమితులయ్యారు. వీరితో పాటు శ్రీలంక తమిళ సంతతికి చెందిన హిందూ ఎంపీ ఉమా కుమరన్ ఆ దేశ విదేశీ ఆఫీసులో జూనియర్ మంత్రి పదవి దక్కించుకున్నారు. కీర్ స్టార్మర్ ప్రధానిగా ఉన్న సమయంలో సీమా మల్హోత్రా, ప్రీత్ కౌర్ గిల్ మంత్రులుగా చేశారు. ఇప్పుడు వాళ్లు వెనక





బెంచీలకు వెళ్లిపోయారు. కనిష్క నారాయన్.. బీహార్‌లోని ముజాఫర్‌పూర్‌లో జన్మించారు. ఆయన ఫ్యామిలీ వేల్స్‌కు వలసవెళ్లింది. 12 ఏళ్ల వయసులో ఆయన లండన్ వెళ్లారు. ఈటన్ కాలేజీ, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీల్లో చదువుకున్నారు. గ్లామోర్గన్ సీటు నుంచి ఆయన ఎంపీగా ఎన్నియ్యారు. గతంలో సైన్స్, ఇన్నోవేషన్, టెక్నాలజీ శాఖ కార్యదర్శిగా చేశారు. సత్‌వీర్ కౌర్.. సౌతాంప్టన్ నుంచి ఎంపీ అయ్యారు. 2024 జూలైలో పార్లమెంట్‌కు తొలిసారి ఎన్నికయ్యారు. ఆమె పేరెంట్స్ పంజాబ్‌కు చెందినవారు. సౌతాంప్టన్‌లో చీరల షాపు ఉండేది. మినిస్ట్రీ ఫర్ ఈక్వాలిటీస్‌లో సహాయ మంత్రిగా చేశారు. హోంశాఖలో కూడా సెక్రటరీగా చేశారు. పార్లమెంటరీ సెక్రటరీగా కూడా ఆమె కొంత కాలం చేశారు. 2025 సెప్టెంబర్ నుంచి ఫిబ్రవరి 2026 వరకు ఆమె మెటర్నిటీ లీవ్‌లో ఉన్నారు. హర్‌ప్రీత్ ఉప్పల్.. హడ్డర్స్‌ఫీల్డ్ నుంచి ఎన్నియ్యారు. అసిస్టెంట్ విప్‌గా నియమితులయ్యారు. పార్లమెంటరీ బిజినెస్‌కు చెందిన ఆదేశాలు ఇస్తుంటారు. ఓటింగ్ సమయంలో ఎంపీలకు కీలక ఆదేశాలు ఇస్తారు. గతంలో ఆమె గ్రేటర్ మాంచెస్టర్ మేయర్ క్యాంపేన్‌లో బర్న్‌హమ్‌తో కలిసి పనిచేశారు.

# 50 ఓటీటీలపై నిషేధం విధించిన కేంద్రం..

## -అసభ్యకర కంటెంట్ వల్లే

**న్యూఢిల్లీ - 25 జూలై (జర్నలిస్ట్ డైరీ) :**
దేశంలో ఓటీటీ యాప్స్ విషయంలో కేంద్రం కఠినంగా వ్యవహరిస్తోంది. దీనిలో భాగంగా అభ్యంతరకర కంటెంట్ ప్రసారం చేస్తున్న ఓటీటీలపై కేంద్రం ఉక్కుపాదం మోపుతోంది. తాజాగా ఇలాంటి 50 ఓటీటీ యాప్స్‌ను నిషేధించినట్లు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి డా.ఎల్.మురుగన్ వెల్లడించారు. దేశ చట్టాలను ఉల్లంఘించి, అసభ్యకర కంటెంట్‌ను ప్రసారం చేసినందుకే వాటిని నిషేధించామని మంత్రి లోక్‌సభలో తెలిపారు. అయితే, ఇలా ఓటీటీలను నిషేదించడం ఇదే మొదటిసారి కాదు. నిబంధనలు ఉల్లంఘించి, అభ్యంతరకర కంటెంట్ ప్రసారం




చేస్తున్న ఓటీటీలపై కేంద్రం నిషేధం విధిస్తూనే ఉంది. ఐటీ (డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) రూల్స్ ఆఫ్ 2021ను అనుసరించకపోవడం వల్ల ఆయా ఓటీటీలపై నిషేధం విధించింది. అలాగే, భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 294, సెక్షన్ 4 (ఇండీసెంట్ రిప్రజెంటేషన్ ఆఫ్ ఉమన్ (ప్రొహిబిషన్) యాక్ట్ ప్రకారం ఓటీటీలపై నిషేధం విధించింది. ఈ సెక్షన్ల ప్రకారం మహిళలను అభ్యంతరకరంగా చూపించినందుకు ఈ సెక్షన్ల ఆధారంగా చర్యలు తీసుకుంటారు. తాజాగా నిషేధం విధించిన యాప్స్ వివరాలను మాత్రం కేంద్రం వెల్లడించలేదు. వాటి వివరాల్ని రహస్యంగానే ఉంచుతామని కేంద్రం ప్రకటించింది. చట్టాల్ని ఉల్లంఘిస్తూ కంటెంట్ ప్రసారం చేసే వాటిపై నిరంతరం నిఘా పెడతామని కేంద్రం తెలిపింది. కేంద్ర నిషేధం అంటే ఓటీటీ యాప్‌లను యాప్ స్టోర్స్ నుంచి తొలగించడం మాత్రమే కాదు. వాటికి సంబంధించిన అన్ని వివరాల్ని బ్లాక్ చేయాలని ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లను కూడా కేంద్రం ఆదేశించింది. గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్‌లలో నిషేధిత యాప్స్ కనిపించవు. ఇప్పటికే డౌన్లోడ్ చేసుకున్నవారికి వాటిని యాక్సెస్ చేసే వీలుండదు. గత ఏడాది కూడా ఆల్ట్, ఉల్లు, దేశిఫ్లిక్స్ వంటి వాటిని కేంద్రం నిషేధించిన సంగతి తెలిసిందే.

# మోదీ సర్కారు అహంకారం ఓడింది'..

## -ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై ఖర్గే

**న్యూఢిల్లీ - 25 జూలై (జర్నలిస్ట్ డైరీ) :**
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్-యూజీ ప్రశ్నాపత్రం లీకేజీ వివాదం, ఢిల్లీలో విద్యార్థుల నిరసనల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. దీనిపై తాజాగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. దేశంలోని విద్యార్థుల గొంతుక ఎట్టకేలకు అహంకారపూరిత ప్రభుత్వ గడపను తాకిందని ఖర్గే వ్యాఖ్యానించారు. విద్యావ్యవస్థ ప్రక్షాళనను కోరుతూ దేశవ్యాప్తంగా వీధుల్లోకి వచ్చి గళమెత్తిన లక్షలాది మంది యువత సాధించిన విజయమిదని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.



ఇది సత్యానికి లభించిన విజయమని, ప్రధాని మోదీ మొండి వైఖరికి దక్కిన ఓటమి అని వ్యాఖ్యానించారు. అవినీతిమయమైన ఈ ప్రభుత్వం కారణంగా నష్టపోయిన కుటుంబాలు అన్నింటిదీ ఈ విజయమని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణ కోసం పార్లమెంటు నుంచి వీధుల వరకు ఏకతాటిపై నిలిచి పోరాడిన ప్రతిపక్షాల ఐక్యతే ఈ విజయానికి కారణమని ఆయన స్పష్టంచేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ యువతరానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిరసనలు తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జి చేసి, దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై నటి ప్రియాంక చోప్రా సామాజిక మాధ్యమాల వేదికగా స్పందించారు. విద్యార్థుల పోరాటాన్ని ప్రస్తావిస్తూ.. ఇది తమ డిమాండ్ల కోసం దృఢంగా నిలబడి నిరసన తెలిపిన యువతకు, ప్రజాస్వామ్యానికి దక్కిన భారీ విజయమని ఆమె పేర్కొన్నారు. ఈ పోస్టు క్షణాల్లో వైరల్ కాగా దీనిపై ప్రియాంక చోప్రా స్పందిస్తూ 'నమస్కారం', 'లవ్' ఎమోజీలను జతచేసి తన మద్దతు చాటారు.

# నా భార్య హాఫ్ ఇండియన్.. నేను జాత్యహంకారిని కాదు : ఎలాన్ మస్క్

**న్యూఢిల్లీ - 25 జూలై (జర్నలిస్ట్ డైరీ) :**
టెస్లా , స్పేస్‌ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్ తనపై వస్తున్న జాతి వివక్ష ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. తాను జాత్యహంకారిని కాదని, తనపై వస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని చెప్పారు. 'ది ఎకానమిస్ట్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజలు మిమ్మల్ని జాత్యహంకారి అంటున్నారు కదా అని ఇంటర్వ్యూలో హోస్ట్ ప్రశ్నించగా.. మస్క్ తన వ్యక్తిగత జీవితాన్ని ఉదాహరణగా చూపిస్తూ సమాధానమిచ్చారు. 'నా జీవిత భాగస్వామి సగం భారతీయురాలు. ఆమెతో నాకు నలుగురు పిల్లలున్నారు. వారిలో ఒక కుమారుడికి ప్రఖ్యాత భారతీయ భౌతిక శాస్త్రవేత్త పేరు పెట్టాను. అలాంటప్పుడు నేను జాత్యహంకారిని ఎలా అవుతాను..?' అని మస్క్ ప్రశ్నించారు. మస్క్ భార్య శివోన్ జిలిస్ సగం భారతీయ మూలాలున్న కెనడియన్. వారి కుమారులలో ఒకరి పేరు మధ్యలో




'శేఖర్స ఉంటుంది. నోబెల్ గ్రహీత, భారత-అమెరికన్ భౌతిక శాస్త్రవేత్త సుబ్రహ్మణ్యన్ చంద్రశేఖర్ గౌరవార్థం ఈ పేరు పెట్టారు. శివోన్ జిలిస్.. మస్క్ స్థాపించిన న్యూరాలింక్ కంపెనీలో 2017 నుంచి కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అంతేకాకుండా తన కంపెనీలలో అన్ని జాతులకు చెందిన వారు ఉన్నత పదవుల్లో ఉన్నారని, అక్కడ ఎలాంటి జాత్యహంకారానికి తావులేదని చెప్పారు. విచిత్రం ఏమిటంటే జాతి వివక్ష ఆరోపణలు ఎదుర్కొంటున్న మస్క్.. స్వయంగా ప్రముఖ హాలీవుడ్ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్‌ను 'శ్వేతజాతి వ్యతిరేక జాత్యహంకారి' అని నిందించడం సంచలనం రేపుతోంది. ఇటీవల విడుదలైన నోలన్ తాజా చిత్రం 'ది ఒడిస్సీ' మూవీలో నటీనటుల ఎంపిక ఈ వివాదానికి కారణమైంది. ప్రఖ్యాత గ్రీకు ఇతిహాసం 'ది ఒడిస్సీ' లోని హెలెన్ ఆఫ్ ట్రాయ్ పాత్రకు నల్లజాతికి చెందిన ఆస్కార్ విజేత నటి లుపిటా యోంగోను ఎంపిక చేయడాన్ని మస్క్ తీవ్రంగా తప్పుబట్టారు. హోమర్ తన రచనలో హెలెన్ పాత్రను 'లేత చర్మం', 'బంగారు జుట్టు' కలిగిన యువతిగా వర్ణించాడని, దానికి విరుద్ధంగా నల్లజాతి నటిని ఎంపిక చేసి నోలన్ తన సమగ్రతను కోల్పోయారని, హోమర్ సమాధిపై అగౌరవం చూపారని మస్క్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' లో ఆరోపించారు.

# భారతీయులు ఉన్న నౌకపై ఇరాన్ జలాల్లో దాడి..

## - 28 మంది సురక్షితం

**న్యూఢిల్లీ - 25 జూలై (జర్నలిస్ట్ డైరీ) :**
28 మంది భారతీయులు పనిచేస్తున్న నౌకపై ఇరాన్ జలాల్లో దాడి జరిగింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హానీ కలగలేదని, భారతీయులు సహా నౌకలోని సిబ్బంది అంతా సురక్షితంగా ఉన్నారని ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం ప్రకటించింది. మొజాంబిక్ దేశానికి చెందిన ఐఎంవో నెం.8818219 అనే దిశ పేరుగల నౌకపై దాడి జరిగిందని రాయబార కార్యాలయం తెలిపింది. ఈ ఘటనపై సంబంధిత అధికారులను సంప్రదిస్తున్నామని



తెలిపింది. దాడి జరిగిన నౌకలో 28 మంది భారతీయ సిబ్బంది ఉన్నారని, వారంతా సురక్షితంగా ఉన్నారని వివరించింది. అధికారులను సంప్రదిస్తూ పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని రాయబార కార్యాలయం తెలిపింది. అయితే, ఈ దాడికి కారకులు ఎవరు, ఎలా దాడి జరిగింది అనే వివరాల్ని మాత్రం అధికారులు వెల్లడించలేదు. నౌకకు ఏమైనా నష్టం వాటిల్లిందా అనే విషయంలో కూడా స్పష్టత లేదు. అంతకుముందు రోజే కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఈ తరహా దాడుల్ని ఖండించారు. వాణిజ్య నౌకలు, పౌర నౌకలపై జరుగుతున్న దాడులను ఆయన ఖండించారు. మనీలాలో గురువారం జరిగిన ఈస్ట్ ఏసియా సదస్సులో జైశంకర్ పాల్గొన్నారు. అంతర్జాతీయ జలాల్లో భద్రత ఉండాలని, అంతర్జాతీయ చట్టాల ప్రకారం వాటిని నిరంతరం తెరిచే ఉంచాలని కోరారు. ఏ పరిస్థితుల్లోనైనా వాణిజ్య నౌకలు, పౌర నౌకలపై దాడులు చేయకూడదని, సముద్రాల్లో ప్రయాణించే సిబ్బందిపై దాడి చేయడం సరికాదన్నారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# అంబేద్కర్ విగ్రహం పట్ల ఎమ్మెల్యే శంకరయ్య ద్వంద వైఖరి విడాలి

**-అక్రమ నిర్మాణాలు తొలగించకుండా నిర్లక్ష్యం చేస్తుంది అధికార పార్టే**

**-ముఖ్య కూడలిలోనే అంబేద్కర్ విగ్రహం స్థాపించాలని బిఎస్పి డిఎస్పి, సిపిఎం , సిపిఐ ఎమ్మార్పిఎస్, T ఎమ్ఆర్పిఎస్, మాల మహానాడు, ఎస్సీ ఎస్టీ రైడ్ ప్రొటెక్షన్ సొసైటీ, ఎస్ఎఫ్ఐ ,ఏఐఎస్ఎఫ్ తదితర పార్టీల ఉమ్మడి డిమాండ్**




**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 25 (జర్నలిస్ట్ డైరీ) :** భారతదేశంలో సమానత్వానికి, ఆత్మగౌరవానికి ప్రతీకగా ఉండే డా. బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహాన్ని చౌరస్తాలోనే సర్కిల్ ఏర్పాటు చేసి ప్రతిష్ఠించాలని బిఎస్పి డిఎస్పి, సిపిఎం , MRPS, T. MRPS , ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ , తెలంగాణ ఉద్యమకారుల సంఘం, ఎస్సీ ఎస్టీ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ పార్టీలు మరియు ప్రజా సంఘాలు ఉమ్మడిగా డిమాండ్ చేస్తున్నాయి. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ప్రజలందరికీ సమాన అవకాశాలు, సమాన ప్రాతినిధ్యం, ఆత్మగౌరవం , సోదర భావం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని ఆయన్ని కొనియాడారు, అలాంటి మహనీయుని విగ్రహాన్ని భారతదేశంలో కాకుండా ప్రపంచ దేశాలు ప్రతిష్టించుకొని గర్వంగా మాట్లాడుతుంటే షాద్నగర్ నియోజకవర్గం లో ఎందుకు భిన్నంగా అధికార పార్టీ నాయకులు వ్యవహరించడం దురదృష్టకరమని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ గారు ఎమ్మెల్యేగా ఎన్నిక కాకముందు అఖిలపక్ష సమావేశంలో అంబేద్కర్ గారి విగ్రహాన్ని చౌరస్తల్లో ప్రతిష్టించి, వలయం ఏర్పాటు చేసి దానికి అంబేద్కర్ చౌరస్తా నామకరణం చేయాలని మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు , అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే శంకర్ గారిలో మార్పు వచ్చిందని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండకుండా వాళ్ల పార్టీ నాయకుల చేత అధికారులపై ఒత్తిడి తీస్తూ పరోక్షంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం చౌరస్తా నుంచి తీసివేయడానికి కారకులవుతున్నాడని దుయ్యబట్టారు, బాబాసాహెబ్ అంబేద్కర్ కు వ్యతిరేకమా అని ప్రశ్నించారు, ఎన్నో పోరాటాలతో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహం మహనీయుని విగ్రహం ప్రతిష్టించే సమయంలో అప్పుడున్న పోలీసులు నాయకుల తలపై గన్ని పెట్టి ప్రాణం తీస్తామని బెదిరించిన ప్రాణం పోయినా అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టి తీరుస్తామన్న నాయకుల పోరాటాన్ని తక్కువ చేసి చూడడం తగదన్నారు, ప్రస్తుతం షాద్నగర్ చౌరస్తాలో రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ప్రతిష్టిచ్చింది కాంగ్రెస్ నాయకులేనని, అందువల్లనే ఆక్సిడెంట్లు జరిగి చాలామంది మరణాలకు కార్పొరేటర్ అని తెలిపారు, , ట్రాఫిక్, సమస్యలకు కారణం అంబేద్కర్ విగ్రహం కాదని, రహదారులు మరియు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మించిన అక్రమ నిర్మాణాలేనని తెలిపారు. అందువల్ల ముందుగా అన్ని అక్రమ నిర్మాణాలను చట్టప్రకారం తొలగించి, అనంతరం చౌరస్తాను శాస్త్రీయంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.అక్రమ నిర్మాణాలను వదిలిపెట్టి, అంబేద్కర్ విగ్రహం జోలికి రావడం సమంజసం కాదు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడానికి లేదా తరలించడానికి ప్రయత్నిస్తే ప్రజలు సహించరు. అలాంటి ప్రయత్నాలను అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు ఐక్యంగా అడ్డుకుంటాయి.షాద్నగర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం చుట్టూ అందమైన సర్కిల్, రక్షణ కంచె, లైటింగ్, పచ్చదనం, సీసీ కెమెరాలు, తగిన మౌలిక సదుపాయాలు కల్పించి, ఆ ప్రాంతాన్ని ఆదర్శప్రాయమైన ప్రాంతంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ అంశంపై ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజల అభిప్రాయాలను గౌరవించాలి. లేకపోతే రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థి, యువజన, కార్మిక సంఘాలతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా దశలవారీ ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించి, ప్రజల మనోభావాలను గాయపరిచే విధంగా వ్యవహరిస్తే, ప్రజలు సహించరని జరిగే పరిణామాలకు కాంగ్రెస్ పార్టీ మరియు షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్ గారు బాధ్యత వహించాలని అల్టిమేట్ మ్ జారీ చేశారు. సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ, ప్రజల ఆత్మగౌరవం కోసం ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్, బిఎస్పి షాద్నగర్ నియోజకవర్గం అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొండేటి మహేందర్ , ధర్మ సమాజ్ పార్టీ నాయకులు చెన్నయ్య, పోమాల జయప్రసద్, సిపిఎం పార్టీ షాద్నగర్ డివిజన్ బాధ్యులు ఈశ్వర్ నాయక్, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరసింహ మాదిగ, టి ఎమ్మార్పీఎస్ నాయకులు సింగపాగ జంగయ్య, మాల మహానాడు రంగారెడ్డి జిల్లా బాధ్యులు మహేష్ మాల, తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఫరుక్ నగర్ మండల అధ్యక్షులు దొడ్డి రవీందర్, ఎస్సీ ఎస్టీ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ జిల్లా నాయకులు జనార్దన్, టెలిఫోన్ వెంకటయ్య గారు, ఎమ్మార్పీఎస్ ఫరూక్ నగర్ మండల నాయకులు బొబ్బిలి పాండు , ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆకాశ నాయక్, తదితర రాజకీయ ప్రజాసంఘాల విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మీరు పెయిడ్ ఉద్యమకారులే..

**-తెలంగాణ ఉద్యమకారుడు దొడ్డి రవీందర్**

**-సమైక్యవాద సంఘాల నాయకులతీరుపై ఆగ్రహం**

**-నిజమైన ఉద్యమకారులను విస్మరించడం దారుణం**

**-ఉద్యమంలో ఫొటోలు దిగి ఇప్పుడు అసలైన ఉద్యమకారులమంటారా?**

**-ఉద్యమ వ్యతిరేకులతో జేఏసీ ఏర్పాటు చేసి అనైక్యతకు కుట్ర**


**-సకల జనుల సమ్మె సమయంలో ప్రత్యేక సెలవులు ఇచ్చింది వాస్తవం కాదా?**

**-ఉద్యమకారుల మధ్య అయోమయం సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలి**

**-ఉద్యమ చరిత్రను వక్రీకరిస్తే తగిన గుణపాఠం తప్పదు**

**-తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలను ప్రభుత్వం గుర్తించాలి**

**-ఉద్యమం పేరుతో రాజకీయాలు చేయడం మానుకోండి**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 25 (జర్నలిస్ట్ డైరీ) :** తెలంగాణ ఉద్యమంలో ఆనాటి యువత, విద్యార్థులు ఎన్నో కష్టనష్టాలను ఓర్చి, ఆస్తులు అమ్ముకుని, రోజువారీ పనులు కోల్పోయి ఉద్యమాల్లో పాల్గొన్నారని, అలాంటి నిజమైన ఉద్యమకారులను నేడు విస్మరించి కొందరు తామే అసలైన ఉద్యమకారులమంటూ పోజులు కొట్టడం దారుణమని తెలంగాణ ఉద్యమకారుడు దొడ్డి రవీందర్ విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీజేఏసి పేరుతో ఇంకా కొనసాగుతూ నిజమైన ఉద్యమకారులను విమర్శిస్తున్న సమైక్యవాద సంఘ నాయకుడు ఎం జనార్ధన్ వ్యాఖ్యలను దొడ్డి రవీందర్ తప్పు పట్టారు. ఆనాడు సమైక్య ఆంధ్రకు మద్దతు ఇచ్చిన కమ్యూనిస్టు పార్టీ అనుబంధ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉద్యమ సమయంలో తమతో ఫొటోలు దిగి, ఇప్పుడు తామే అసలైన తెలంగాణ ఉద్యమకారులమంటూ చెప్పుకోవడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని జేఏసీని ఏర్పాటు చేసి, దానిని ఉద్యమ వ్యతిరేకులతో నింపి తెలంగాణ ఉద్యమకారుల మధ్య అనైక్యతకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇటీవల నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న వారిలో సమైక్యవాద ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉన్నారని, ఆ సంఘం తెలంగాణ ఉద్యమంలో ఏ విధంగా పోరాటం చేసిందో చెప్పాలని దొడ్డి రవీందర్ డిమాండ్ చేశారు. 42 రోజుల సకల జనుల సమ్మె సమయంలో ప్రభుత్వం సమ్మె కాలానికి ప్రత్యేక సెలవులు ఇచ్చిందని, అలాంటి పరిస్థితుల్లో ఉద్యమంలో పాల్గొన్న వారిని 'పెయిడ్ ఉద్యమకారులు' అని ఎందుకు అనకూడదని ప్రశ్నించారు. ప్రస్తుతం కొందరు తెలంగాణ ఉద్యమకారుల మధ్య అయోమయం, అనైక్యత సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించిన దొడ్డి రవీందర్, ఉద్యమ చరిత్రను వక్రీకరించే వారికి భవిష్యత్తులో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు..

# ఆమనగల్లు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఏసిపి

**మహేశ్వరం ఏసిపి జానకి రెడ్డి**

**ఆమనగల్లు, జులై25 (జర్నలిస్ట్ డైరీ)** రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పోలీస్ స్టేషన్ ను మహేశ్వరం ఏసిపి ఎస్ జానకి రెడ్డి సందర్శించి స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి




మరియు విజిబుల్ పోలీసింగ్ ను పరిశీలించారు. విసిటింగ్ నోట్ లో సిబ్బందికి పలు కీలక సూచనలు జారీ చేశారు. పెండింగ్ లో ఉన్న గ్రేవ్ కేసుల దర్యాప్తును వేగవంతంగా నాణ్యతతో పూర్తి చెయ్యాలని,సీసీ టీన్స్ ఈ సాక్షి వ్యవస్థలను దర్యాప్తులో సమర్థవంతంగా ఉపయోగించాలని సూచించారు.సైబర్ నేరాలు,రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు.క్షేత్రస్థాయిలో భద్రతను పెంపొందిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని,రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ స్టేషన్ పరిసరాలను హరితవనంలా పరిశుభ్రంగా ఉంచాలన్నారు.ఈ సూచనలను పాటిస్తూ ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించాలని ఏసీపి జానకి రెడ్డి ఆమనగల్లు ఎస్ హెచ్ ఓ వెంకటేశ్వర్లు కు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది

# దేశ యువతకు అభినందనలు

**-ప్రజాస్వామ్యం గెలిచింది**

**-ప్రజలు తలుచుకుంటే ఏదైనా సాధిస్తారని రుజువయింది**

**-నీట్ పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడానికి స్వాగతిస్తున్నాం**

**-మూడవాత్ రాంబల్ నాయక్ రాష్ట్ర అధ్యక్షులు లంబాడి హక్కుల పోరాట సమితి.**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 25 (జర్నలిస్ట్ డైరీ) :** కేంద్ర ప్రభుత్వం జన్ జీల పోరాటంతో దిగివచ్చి నీట్ పరీక్షకు పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ కేంద్రం విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడానికి జన్ జి ల విజయం గా భావిస్తూ ప్రజాస్వామ్య గెలిచింది ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చినందుకు, విద్యారంగాలలో సంస్కరణలు చేయాలి నీట్ లీకేజీకి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి, ఇది దేశ యువత సాధించిన పోరాట ఫలితం ఏ ప్రభుత్వాలైన విద్యార్థులతో పెట్టుకుంటే ఇదే గతి పడుతుంది, విద్యార్థుల మహా ఉద్యమ పోరాటానికి లంబాడి హక్కుల పోరాట సమితి సెల్యూట్ చేస్తుంది. ఇది ప్రజాస్వామ్య విజయంగా లంబాడి హక్కుల పోరాట సమితి భావిస్తూ ఉన్నది. భవిష్యత్తులో యువతే ప్రధాన పాత్ర పోషించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడితే ఎవరికైనా ఇదే గతి పడుతుందని లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తూ ఉన్నది.

# కేంద్రాన్ని సత్తా చూపించిన విద్యార్థులు

**కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్**

**ఎన్ని కుట్రలు చేసినా ప్రజాస్వామ్యం గెలిచింది.**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 25 (జర్నలిస్ట్ డైరీ) :** నీట్ పేపర్ లీక్ కు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, కాక్రూచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనతో కేంద్రం దిగిరాక తప్పలేదని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ అన్నారు. ఇది ప్రజాస్వామ్య విజయంగా చూడాలని , విద్యార్థుల ఆందోళనకను అనేక రకాలుగా వక్రీకరించి మాట్లాడిన వారికి చెంపపెట్టు లాంటిదని విమర్శించారు. పోరాడితే పోయేది ఏమీ లేదని ఈ పోరాటం నిరూపించిందని తెలిపారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా యువత విజయం . ఇప్పటికైనా ఈ ఉద్యమాన్ని , విద్యార్థులను అభినందించాలని అన్నారు.

# అనిల్ కుమార్ అకాల మృతి పట్ల ఎమ్మెల్యే శంకర్ తీవ్ర సంతాపం

**-పాలకొండ అనిల్ కుమార్ గౌడ్ మృతి పట్ల షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దిగ్భ్రాంతి..**

**-కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 25 (జర్నలిస్ట్ డైరీ) :** షాద్‌నగర్ పట్టణానికి చెందిన ప్రముఖ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ మశ్చీందర్ గౌడ్ (చందు) కుటుంబాన్ని షాద్‌నగర్ శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ శనివారం పరామర్శించారు. మశ్చందర్ గౌడ్ సోదరుడు పాలకొండ అనిల్ కుమార్ గౌడ్ చిన్న వయసులోనే అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందడం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ?ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ఆరోగ్యంగా ఉన్న అనిల్ కుమార్ గౌడ్ ఇంత చిన్న వయసులో ఆకస్మాత్తుగా మృతి చెందడం ఎంతో బాధాకరమని, ఆ కుటుంబానికి ఇది తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. స్వయంకృషితో ఎదగడంతో పాటు, తోటివారికి ఉపాధి కల్పించిన అనిల్ కుమార్ అకాల మృతి పట్ల ఆయన తీవ్ర సంతాపం తెలిపారు.

బాధలో ఉన్న జర్నలిస్ట్ మచ్చేందర్ గౌడ్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని భరోసానిచ్చారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## తెలంగాణ జానపద సాంప్రదాయానికి అద్దం పట్టే 'బాయిలోనే బంగారు తల్లి' పాట


### షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ 'బాయిలోనే బంగారు తల్లి ఎల్లమ్మ' బోనం పాట పోస్టర్ ఆవిష్కరణ



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 25 (జర్నలిస్ట్ డైరీ) :** షాద్‌నగర్ పట్టణంలోని ఈశ్వర్ కాలనీకి చెందిన విఘ్నేష్, కీర్తి తదితరులు కలిసి రూపొందించిన "బాయిలోనే బంగారు తల్లి ఎల్లమ్మ బోనం" జానపద గీతం పోస్టర్‌ను మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగకు సంబంధించిన జానపద గీతాలను యువత రూపొందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి పాటలు తెలంగాణ ఆత్మను, గ్రామీణ సంప్రదాయాలను భావితరాలకు చేరవేస్తాయని అన్నారు. పాట విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## హైదర్‌నగర్ డివిజన్‌లో ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు..

### - శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 25 (జర్నలిస్ట్ డైరీ) :** తొలి ఏకాదశి పర్వదినంను పురస్కరించుకొని హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు లోని సెవెన్ హిల్స్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన పూజ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తో కలసి పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ... తొలి ఏకాదశిని "దేవశయని ఏకాదశి" అని కూడా అంటారు అని, ఆషాఢ శుక్ల ఏకాదశి నాడు శ్రీ మహావిష్ణువు యోగ నిద్రలోకి వెళ్తాడు. ఈ రోజు నుంచి నాలుగు నెలల పాటు "చాతుర్మాస దీక్ష" ప్రారంభమవుతుంది అని, ఉపవాసం, విష్ణు పూజల ద్వారా ఇంద్రియ నిగ్రహం, ఆరోగ్యం మరియు ఆధ్యాత్మిక ప్రశాంతత లభిస్తాయి అని, ఆ దేవుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కొరుకుతున్నాను అని తెలియచేశారు.

## రోడ్డు వెడల్పు అనంతరం మధ్యలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

### - మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 25 (జర్నలిస్ట్ డైరీ) :** షాద్ నగర్ పట్టణ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు సహకరించవలసిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అభిప్రాయపడ్డారు. ఎప్పుడైతే రోడ్ల వెడల్పు, రవాణా వ్యవస్థ బలోపేతం అవుతుందో ఆ ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందినందుకు అవకాశాలు ఉంటాయనే విషయాన్ని గ్రహించాలని కోరారు.బీముఖ్యంగా షాద్ నగర్ చౌరస్తా విస్తరణ అభివృద్ధి కోసం గత ప్రభుత్వంలోనే నిధులు మంజూరు చేసినప్పటికీ వివిధ కారణాల చేత రోడ్డు విస్తరణ పనులు జరగలేదని గుర్తు చేశారు. ఇటీవల కాలంలో రోడ్డు విస్తరణ పనులు చేస్తామని వెలువడుతున్న వార్తలు నేపథ్యంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రోడ్డు విస్తరణ చేపట్టిన అనంతరం సర్కిల్ (మధ్యన)ఏర్పాటు చేయాలని అభిప్రాయపడ్డారు. స్థానికుల, పట్టణ వ్యాపారుల అభిప్రాయాల మేరకు వీలైనంత ఎక్కువగా రోడ్డు విస్తరణ చేస్తే సౌలభ్యంగా ఉంటుందని సూచించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుపై ప్రభుత్వంతోపాటు ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ చూపవలసిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

# చిన్నారుల ప్రాణాలతో చెలగాటం ఆడకండి..

**-15 ఏళ్లు దాటిన బస్సు బయటకు వస్తే సీజ్ చేస్తాం..**

**-పాఠశాల యాజమాన్యంపై కూడా కఠిన చర్యలు తప్పవు..**

**-షాద్ నగర్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ స్వప్న హెచ్చరిక..**

**-చౌదరిగుడా సహస్రను బలి కొన్న బస్సు సీజ్**




**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 25 (జర్నలిస్ట్ డైరీ) :** ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు చిన్నారుల ప్రాణాలతో చెలగాటం ఆడితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని షాద్ నగర్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ స్వప్న హెచ్చరించారు. చౌదరిగుడా మండల కేంద్రంలోని అభ్యాస విద్యాపీఠంలో పాఠశాల బస్సు కింద పడి యూకేజీ విద్యార్థి చిన్నారి సహస్ర మరణించిన నేపథ్యంలో ఆమె వాహన తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ 15 సంవత్సరాలు దాటిన బస్సులను ఎట్టి పరిస్థితుల్లోనూ నడపకూడదని, కానీ అభ్యాస పాఠశాలకు సంబంధించిన బస్సు 15 సంవత్సరాలు దాటినప్పటికీ వాళ్లు తమకు సమాచారం ఇవ్వకుండా, స్క్రాప్ ఇవ్వకుండా కొనసాగుతున్నారని స్పష్టం చేశారు. విద్యార్థుల బంద్ ఉన్న నేపథ్యంలో ఈ బస్సును బయటకు తీసి వాడేందుకు ప్రయత్నించారని తెలిపారు. ప్రస్తుతం ఆ బస్సును సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఇక మీద ప్రైవేటు పాఠశాల నిర్వాహకులు ఫిట్నెస్ లేని బస్సులను వాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దీనిపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నామని, గత రెండు రోజుల్లో మూడు బస్సులను సీజ్ చేయడం జరిగిందని ఆమె స్పష్టం చేశారు. ప్రైవేటు పాఠశాలల యజమానులు నిబంధనలు అనుసరించకుండా విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడితే సహించేది లేదని హెచ్చరించారు. ఇకముందు ఇలాంటివి జరగకుండా చూడాలని ఆమె స్పష్టం చేశారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన ఆరెకపూడి గాంధీ

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 25 (జర్నలిస్ట్ డైరీ)** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ- ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీ మరియు మయూరి నగర్ కాలనీల లో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పరిశీలించిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ... ప్రతిష్ఠాత్మకంగా మారిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ- ఎస్ఐఆర్ లో భాగంగా ప్రతీ ఒక్కరు తమ వివరాలను ఎన్యుమరేషన్ పత్రంలో పూర్తి వివరాలు నింపి , సంతకం చేసి బిఎల్వో లకు అందచేయాలని, ప్రతి ప్రతి దశను స్పష్టంగా తెలుసుకొని సరైన వివరాలతో మీ ఫారమ్‌ను పూర్తి చేయాలని. ఏవైనా సందేహాలుంటే మీ బూత్ లెవల్ ఆఫీసర్లను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలియచేశారు.రాజ్యాంగం మనకు కల్పించిన గొప్ప ఆయుధం ఓటు హక్కు అని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన గొప్ప ప్రజాస్వామ్య దేశం మనది అని, ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఓటు అమూల్యమైనది. ఓటు హక్కు కోల్పోతే ప్రజాస్వామ్య మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది.కావున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొని తమ అమూల్యమైన ఓటు ను నమోదు చేసుకోవాలని ,చివరి తేదీ జూలై 24 వరకు మాత్రమే నేను ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత తో ఓటు హక్కు ను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలియచేశారు.

ఎస్ఐఆర్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని,సువర్ణ అవకాశం అని, పేద, మధ్యతరగతి ప్రజలు నివసిస్తున్న ప్రాంతాలలో బారీగా నమోదు చేసుకోవడానికి ముందుకు వస్తున్నారు కానీ ఎన్యుమరేషన్ ఫామ్ లు నింపడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని, బీఎల్వో లు బాగా కష్టపడుతున్నారు అని, తక్కువ సమయం ఉండటం వలన, 5 రోజులు లేటు గా ఫామ్స్ రావడం , హై రైజింగ్ బిల్డింగ్, విల్లాస్ , గేటెడ్ కమ్యూనిటీ ప్రాంతాలలోకి బీఎల్వో లను అనుమతివ్వకపోవడం వలన ఇబ్బందికర పరిస్థితులను గమనించడం జరిగినది అని తెలియచేశారు. వీటన్నింటినీ అధిగమించడానికి ఈ వారం రోజులు బాగా కష్టపడి ప్రజల్లోకి విస్తృత



అవగాహన పెంచి, ఓటు నమోదు పెంచేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని , ఓటు నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, , యువత,కాలనీల అసోసియేషన్ సభ్యులు, గేటెడ్ కమ్యూనిటీ అసోసియేషన్ సభ్యులు , సోషల్ వర్కర్స్ ప్రజాప్రతినిధులు ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియచేశారు. ఓటు అనేది ప్రజాస్వామ్యంలో గొప్ప ఆయుధం అని, 18 సంవత్సరాలు ప్రతి వయోజనుడు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని , భావి భారత పౌరుడిగా నైతిక హక్కు ఓటు హక్కు అని, అందరూ నమోదు చేసుకోవాల్సిన బాధ్యత ఉంది అని, చాలా ఇండ్లలో ఎన్యుమరేషన్ పత్రాలు నింపిన తరువాత బీఎల్వో కు అందచేయట్లేదు అని, కానీ ఎన్యుమరేషన్ పత్రాలు నింపి సంతకం చేసి బీఎల్వో కి వెనక్కి ఇచ్చినప్పుడు మాత్రమే ఓటు నమోదు అవుతుంది అని, ఇవ్వని వారి ఓటు హక్కు ను కోల్పోవడం జరుగుతుంది అని తెలియచేశారు.అనేక కోణాలలో ఆలోచిస్తే ఓటు హక్కు ను కోల్పోతే భవిష్యత్తులో అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది అని, అనేక సంక్షేమ పథకాలు కోల్పోయే పరిస్థితి వస్తుంది అని, కళ్యాణ లక్ష్మీ, షాది మూబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి, సబ్సిడీ,లోన్ లు కోల్పోయే పరిస్థితి ఏర్పడితే భవిష్యత్తు అంధకారం అవుతుంది అని, ప్రతి అంశానికి ఆధార్ కార్డ్ ను అడిగినట్టే , భవిష్యత్తు లో ఓటు హక్కు ఏ ప్రాంతంలో ఉంది, ఓటు హక్కు ఉందా అని అడిగే పరిస్థితి వస్తె చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది అని కావున ప్రతిఒక్కరు తప్పనిసరిగా ఓటు ను నమోదు చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కష్టపడాలని, కలెక్టర్ గారు, జోనల్ కమిషన్ గార్లు నిత్యం టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తూ, అధికారులకు సూచనలు,సలహాలు ఇస్తూ, నిత్యం అందుబాటులో ఉంటున్నారు అని, ప్రతి ఒక్కరు సహకరించి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అప్పుడే ప్రతి ఒక్కరికి నమోదు అవుతుంది అని, ప్రతిఒక్కరు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకొని భవిష్యత్తులో ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని , ఓటు నమోదు కు జూలై 24 వ తేదీ చివరి తేదీ అని , బీఎల్వో లు మీ ఇంటికి వచ్చి ఓటు నమోదు చేస్తున్నారు అని, ఎస్ఐఆర్ తర్వాత నమోదు చేసుకుంటామంటే అవకాశం ఉండదు అని, అప్పుడు చాలా ఇబ్బందులు ఎదురవుతాయి అని, అప్పుడు మీరు అధికారుల చుట్టూ తిరగాలని, రకరకాల పత్రాలు చూపించుకోవాల్సి వస్తుంది అని, ఇప్పుడు పాత ఓటు చూపించి పూర్తి వివరాలు నింపి ఓటు హక్కు ను పొందడం సులభతరం అని తెలియచేశారు.ఎస్ఐఆర్ లో భాగంగా ఓటరు జాబితాలో పేరు ఉన్న ప్రతి ఒక్కరికి ఎన్యూమరేషన్ ఫామ్ ఇస్తారు అని, ఫామ్ తిరిగి బీఎల్ ఓ కు ఇచ్చినవారికి మాత్రమే ఓటు హక్కు ఉంటుందని, బీఎల్ ఓలు ఇంటింటికి తిరిగి ఎన్యూమరేషన్ ఫామ్ ఇస్తారని, తిరిగి బీఎల్ఓ నే తీసుకుంటారని, ఇలా ప్రతి ఇంటికి మూడు సార్లు వస్తారని తెలిపారు. ఎన్యూమరే షన్ ఫామ్ లో కుటుంబంలోని ఎవరైనా ఒకరు సంతకం చేయాల్సి ఉంటుందని, లేదంటే ముసాయిదా ఓటరు. జాబితాలో పేరు ఉండదన్నారు. ఎన్యూమరేషన్ ఫామ్ అక్ నాలెడ్జిమెంట్ కూడా ఇస్తారని తెలిపారు. ఎన్యూమరేషన్ అందజేసేటప్పుడు ఎలాంటి డాక్యుమెంట్స్ ఇవ్వాల్సిన అవసరంలేదని స్పష్టం చేశారు. ఫామ్ ఇచ్చినవాళ్ల పేరు ముసాయిదా ఓటరు జాబితాలో ఉంటుందని, తర్వాత ఫైనల్ ఓటరు జాబితాలో కూడా ఉంటుందని వివరించారు. ముసాయిదా ఓటరు జాబితాలో పేరు ఉండనివాళ్లకు సంబంధించిన జాబితాను ఈ ఆ0 ఆఫీసుల వద్ద పబ్లిష్ చేస్తామని చెప్పారు. వారికి ఈఆర్ ద్వారా నోటీసులు జారీచేస్తారని, ఎన్నికల సంఘం గుర్తించిన ఐడీ కార్డులను జతపర్చి అధికారులకు అందజేయాలని సూచించారు.

# "దేశ యువత గెలిచింది... ఇక సిద్ధాపూర్ యువత గెలిపించాలి!"

**-విద్యార్థుల ఉద్యమ విజయానికి దేశ యువతకు విప్లవ అభినందనలు..**

**-అదే పోరాట స్ఫూర్తితో జీవో 641 రద్దు వరకు డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఉద్యమంలో ప్రతి యువకుడు భాగస్వామి కావాలి**

**-ఎల్‌హెచ్‌పీఎస్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ ప్రధాన కార్యదర్శి బిచ్యా నాయక్**




**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 25 (జర్నలిస్ట్ డైరీ) :** దేశ భవిష్యత్తు కోసం పోరాడిన యువత మరోసారి తమ శక్తిని దేశానికి చాటిందని ఎల్‌హెచ్‌పీఎస్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ ప్రధాన కార్యదర్శి బిచ్యా నాయక్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ఐక్యంగా ఉద్యమిస్తే ప్రభుత్వాలు కూడా నిర్ణయాలను మార్చాల్సి వస్తుందని ఆయన అన్నారు. విద్యార్థుల ఉద్యమం దేశవ్యాప్తంగా యువశక్తి గొంతును వినిపించి విజయాన్ని సాధించిందని, ఆ ఉద్యమంలో భాగమైన ప్రతి యువకుడికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అదే పోరాట స్ఫూర్తితో సిద్ధాపూర్, పరిసర గ్రామాలు, తండాలకు చెందిన యువత డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఉద్యమంలో ముందుండాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం జారీ చేసిన జీవో 641 ను వెంటనే ఉపసంహరించుకుని, సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ వల్ల భూములు, భూగర్భ జలాలు, పర్యావరణం, ప్రజల ఆరోగ్యం తీవ్రంగా ప్రభావితమయ్యే ప్రమాదం ఉందన్నారు.

దేశ యువత సాధించిన విజయం ప్రతి ఉద్యమానికి స్ఫూర్తి. ఇప్పుడు అదే ఐక్యత, అదే పట్టుదలతో సిద్ధాపూర్ ఉద్యమాన్ని విజయవంతం చేయాలి. జీవో 641 ఉపసంహరించే వరకు, డంపింగ్ యార్డ్ రద్దయ్యే వరకు ఉద్యమం ఆగదు. ప్రతి గ్రామం.. ప్రతి తండా.. ప్రతి యువకుడు ప్రజా ఉద్యమంలో భాగస్వామి కావాలి. అని బిచ్యా నాయక్ పిలుపునిచ్చారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# జూలై 27 నుంచి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

**-షాద్‌నగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్.ఆర్. సరిత**

**-షాద్‌నగర్ అక్రమ ఆక్రమణలు తొలగించేందుకు అధికారుల నిర్ణయం**

**చౌరస్తాలో 2020--2025 మధ్య 9 ఘోర ప్రమాదాలు**

**-విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల తరలింపునకు ఆదేశాలు**

**-ట్రాఫిక్ రద్దీ నివారణకు సమన్వయంతో చర్యలు**

**-రోడ్డు విస్తరణ పూర్తయ్యే వరకు ఆర్టీసీ బస్సులకు యూటర్న్**

**-షాద్‌నగర్ చౌరస్తాను ప్రమాద రహితంగా మార్చడమే లక్ష్యం**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 25 (జర్నలిస్ట్ డైరీ,) :**
షాద్‌నగర్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రోడ్డు విస్తరణ, జంక్షన్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్.ఆర్. సరిత ఆదేశించారు. రోడ్డు విస్తరణకు సంబంధించిన ఉత్తర్వులను ఆమె మీడియాకు శనివారం విడుదల చేశారు. ఈ మేరకు జూలై 24న సంబంధిత శాఖల అధికారులకు లేఖ జారీ చేశారు. కోతూర్ -- సోలీపూర్ రహదారి గతంలో పాత ఎన్‌హెచ్-7లో భాగంగా ఉండగా, ప్రస్తుతం స్టేట్ హైవేగా మారి నాలుగు లేన్ల రహదారిగా అభివృద్ధి చెందింది. అయితే షాద్‌నగర్ చౌరస్తా వద్ద ఆక్రమణల కారణంగా రహదారి వెడల్పు తగ్గిపోయి తీవ్ర ట్రాఫిక్ రద్దీ, తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ప్రజాప్రతినిధులు, స్థానికులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో జూలై 3న సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో పలు అక్రమ ఆక్రమణలను గుర్తించారు. అనంతరం జూలై 22న షాద్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమావేశంలో ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, స్థానికులు చౌరస్తా వద్ద నెలకొన్న ట్రాఫిక్ సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. 2020 నుంచి 2025 మధ్య చౌరస్తాలో సుమారు 9 ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు సమావేశంలో పేర్కొన్నారు.
రోడ్డు మార్జిన్లలో అక్రమ ఆక్రమణలు, వాణిజ్య సముదాయాల ముందు వాహనాల విచ్చలవిడి పార్కింగ్ కారణంగా వాహనాలు, పాదచారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని అధికారులు గుర్తించారు. చౌరస్తా వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలను అవసరమైతే నిబంధనల ప్రకారం తాత్కాలికంగా అనువైన ప్రాంతానికి తరలించాలని కొందరు సూచించారు. రోడ్స్ అండ్ బిల్డింగ్స్, మున్సిపల్, టీజీఎస్ఎస్పీడీసీఎల్ శాఖల అధికారులు సమన్వయంతో జూలై 27 నుంచి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించేందుకు అంగీకరించారు. రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న అక్రమ ఆక్రమణలను మున్సిపల్ అధికారులు తొలగించాలని, రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను నిబంధనల ప్రకారం తరలించాలని ఆదేశించారు. అదేవిధంగా ఆక్రమణల తొలగింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తహసీల్దార్, ఫరూక్‌నగర్ మండల రెవిన్యూ మరియు షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ అధికారులు సమన్వయంతో బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు విస్తరణ పనులు పూర్తయ్యే వరకు హైదరాబాద్ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు పరిగిరోడ్డులోని పోచమ్మ ఆలయం వద్ద యూటర్న్ తీసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ డిపో మేనేజర్‌ను కోరారు. షాద్‌నగర్ చౌరస్తాను సురక్షితంగా, ప్రమాద రహితంగా మార్చే లక్ష్యంతో ఆక్రమణల తొలగింపు, రోడ్డు విస్తరణ, జంక్షన్ అభివృద్ధి పనులను సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్డీవో సరిత ఆదేశించారు.

# "మోదీ ప్రభుత్వం మెడలు వంచిన కాక్రోచ్ జనతా పార్టీ"



భారత రాజకీయ చరిత్రలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఎన్నికల్లో ఓటమి చెందడం, ప్రతిపక్షాల ఒత్తిడికి తలవంచడం, న్యాయస్థానాల జోక్యంతో నిర్ణయాలు మార్చుకోవడం వంటి సంఘటనలు ఎన్నో జరిగాయి. కానీ సోషల్ మీడియాలో వ్యంగ్యంగా ప్రారంభమైన ఒక యువజన ఉద్యమం దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులను, నిరుద్యోగ యువతను ఏకం చేసి, చివరకు కేంద్ర ప్రభుత్వాన్ని చర్చల బల్లపైకి తీసుకురావడం, తమ ప్రధాన డిమాండ్లను అంగీకరించే పరిస్థితి తీసుకురావడం ఇటీవలి భారత రాజకీయాల్లో అత్యంత విశేషమైన పరిణామంగా నిలిచింది. "కాక్రోచ్ జనతా పార్టీ (జజీపీ)" పేరుతో ప్రారంభమైన ఈ ఉద్యమం కేవలం ఒక వైరల్ ప్రచారం కాదు. యువతలో పేరుకుపోయిన అసంతృప్తి, నిరుద్యోగం, పరీక్షల అవకతవకలు, ప్రభుత్వ జవాబుదారీతనం వంటి అంశాలపై వ్యక్తమైన సామూహిక రాజకీయ స్పందనగా అనేక జాతీయ, అంతర్జాతీయ మీడియా సంస్థలు విశ్లేషించాయి. ఈ ఉద్యమానికి మూలం ఒక వ్యంగ్య వ్యాఖ్య. "కాక్రోచ్" అనే పదాన్ని అవమానకరంగా ఉపయోగించిన సందర్భాన్ని యువత తమ ఆత్మగౌరవ చిహ్నంగా మార్చుకుంది. అవమానాన్ని ప్రతిఘటనగా, హేళనను రాజకీయ భాషగా, మీమ్‌లను ఉద్యమ సాధనంగా మార్చడం ఈ ఉద్యమం ప్రత్యేకత. గార్డియన్, అసోసియేటెడ్ ప్రెస్, సీబీఎస్, అల్ జజీరా వంటి అంతర్జాతీయ మీడియా సంస్థలు దీనిని భారత జనరేషన్-జెడ్ రాజకీయ చైతన్యానికి కొత్త రూపంగా అభివర్ణించాయి. ప్రారంభంలో ప్రభుత్వం ఈ ఉద్యమాన్ని పెద్దగా పట్టించుకోలేదు. కొంతమంది నేతలు దీనిని సోషల్ మీడియా హడావుడిగా కొట్టిపారేశారు. అయితే నిరంతర నిరసనలు, జంతర్ మంతర్ వద్ద వేలాది మంది విద్యార్థుల సమీకరణ, దేశవ్యాప్తంగా విస్తరించిన మద్దతు, అంతర్జాతీయ మీడియా దృష్టి పరిస్థితిని మార్చేశాయి. చివరకు కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపి కీలక డిమాండ్లను పరిశీలించేందుకు అంగీకరించడంతో పాటు, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ఈ ఉద్యమానికి అతిపెద్ద రాజకీయ విజయంగా పరిగణించబడింది. అలాగే నిరసనకారులపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవడం, పరీక్షల సంస్కరణలపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం కూడా ఈ పరిణామంలో భాగమయ్యాయి. ఇది కేవలం ఒక మంత్రి రాజీనామా కథ కాదు. గత కొన్నేళ్లుగా ప్రభుత్వ నియామక పరీక్షల్లో పేపర్ లీకులు, పరీక్షల రద్దు, సాంకేతిక లోపాలు, నియామకాల ఆలస్యం వంటి సమస్యలు లక్షలాది మంది యువత భవిష్యత్తును ప్రభావితం చేశాయి. ఉద్యోగాల కొరత, నిరుద్యోగం, పరీక్షలపై నమ్మకం కోల్పోవడం వంటి అంశాలు కలిసి యువతలో తీవ్ర అసంతృప్తిని పెంచాయి. అదే అసంతృప్తికి కాక్రోచ్ ఉద్యమం రాజకీయ రూపం ఇచ్చిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఉద్యమం మరో ముఖ్యమైన అంశాన్ని బయటపెట్టింది. 2014 తర్వాత సోషల్ మీడియాను రాజకీయ ప్రచారానికి అత్యంత సమర్థవంతంగా ఉపయోగించిన పార్టీగా బీజేపీ గుర్తింపు పొందింది. కానీ ఇప్పుడు అదే డిజిటల్ వేదికలు ప్రభుత్వంపై విమర్శలకు, వ్యంగ్యానికి, యువత ఐక్యతకు ఆయుధాలయ్యాయి. మీమ్‌లు, చిన్న వీడియోలు, వ్యంగ్య పోస్టులు కోట్లాది మంది యువతను ఆకర్షించాయి. ఒకప్పుడు అధికారానికి బలాన్నిచ్చిన డిజిటల్ ప్రపంచమే ఇప్పుడు అధికారాన్ని ప్రశ్నించే వేదికగా మారిందని అనేక విశ్లేషణలు పేర్కొన్నాయి. ఈ ఉద్యమం భారత ప్రజాస్వామ్యానికి మరో సందేశాన్ని కూడా ఇచ్చింది. యువత రాజకీయాల పట్ల నిరాసక్తంగా ఉందనే అభిప్రాయాన్ని ఇది సవాలు చేసింది. ఉద్యోగం, విద్య, పరీక్షలు, భవిష్యత్తు వంటి ప్రత్యక్ష సమస్యలు తలెత్తినప్పుడు యువత ఎంత వేగంగా సంఘటితమవుతుందో ఈ ఉద్యమం చూపించింది. సంప్రదాయ రాజకీయ పార్టీలకు వెలుపల కూడా భారీ ప్రజా చైతన్యం ఏర్పడగలదని ఇది నిరూపించింది.

అయితే ఈ ఉద్యమాన్ని విమర్శించినవారూ ఉన్నారు. సోషల్ మీడియా ఉత్సాహం దీర్ఘకాల రాజకీయ ప్రత్యామ్నాయంగా మారుతుందా? ఉద్యమం తర్వాత సంస్థాగత నిర్మాణం ఎలా ఉంటుంది? వ్యంగ్యం మాత్రమే సరిపోతుందా? వంటి ప్రశ్నలు కూడా లేవనెత్తబడ్డాయి. ప్రభుత్వంతో చర్చల అనంతరం నిరసనలు విరమించడాన్ని కొందరు వ్యూహాత్మక విజయంగా చూస్తే, మరికొందరు ఉద్యమ ఉత్సాహం తగ్గే ప్రమాదంగా అభివర్ణించారు. ఈ ఉద్యమంలో మరో ఆసక్తికర అంశం ప్రముఖుల మౌనం. అనేక సినీ, క్రీడా ప్రముఖులు స్పందించకపోవడంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ప్రజల మద్దతుతో ఎదిగిన ప్రముఖులు ప్రజా సమస్యలపై ఎందుకు మాట్లాడటం లేదనే ప్రశ్నలు దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి. ఇది భారత ప్రజా జీవితంలో సెలబ్రిటీల సామాజిక బాధ్యతపై కొత్త చర్చకు నాంది పలికింది.

మొత్తానికి, కాక్రోచ్ జనతా పార్టీ కథను కేవలం ఒక వ్యంగ్య ఉద్యమంగా చూడడం సరైంది కాదు. అది భారత యువతలో పెరుగుతున్న అసహనం, అవకాశాల కోసం పోరాటం, జవాబుదారీతనాన్ని డిమాండ్ చేసే ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతీకగా నిలిచింది. ప్రభుత్వం చివరకు చర్చలకు రావడం, కొన్ని కీలక డిమాండ్లను అంగీకరించడం ప్రజాస్వామ్యంలో ప్రజా ఒత్తిడికి ఉన్న శక్తిని గుర్తు చేసింది. అదే సమయంలో ఉద్యమాల విజయాన్ని కేవలం తక్షణ రాజకీయ ఫలితాలతో కాకుండా, దీర్ఘకాలిక విధాన మార్పులు, పరీక్షల పారదర్శకత, ఉద్యోగాల సృష్టి, యువత విశ్వాస పునరుద్ధరణ వంటి అంశాల ద్వారా మాత్రమే కొలవాలి. ఈ సంఘటన భారత రాజకీయాలకు ఒక హెచ్చరిక కూడా, ఒక పాఠం కూడా---ప్రజల ఆవేదనను, ముఖ్యంగా యువత ఆవేదనను, ఎంతకాలం విస్మరించినా ఒక దశలో అది అధికారాన్నే చర్చల బల్లపైకి తీసుకువచ్చే శక్తిగా మారుతుంది.

**డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.9849328496.**
ramkishore.1504@gmail.com

## 13వ వార్డు లోని సమస్యలపై మునిసిపల్ కమిషనర్ కు వినతి పత్రం



**ఆమనగల్లు,జులై25 (జర్నలిస్ట్ డైరీ,) :**
రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు లో ఉన్న మురికి గుంతలు, ముళ్ళ కంప చెట్లు,బండరాళ్లను వెంటనే తొలగించాలని కోరుతూ కౌన్సిలర్ పుల్లారెడ్డి అనూషతో కలిసి కాలనీవాసులు శనివారం ఆమనగల్లు మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ పెద్ద పెద్ద గుంతలు,ముళ్ళకంప చెట్లు, పెద్ద రాళ్లు ఉండడం ద్వారా విష సర్పాలు తిరుగుతున్నాయని,అలాగే పందులకు నివాసంగా ఉంటూ విష జ్వరాలు డెంగ్యూ,మలేరియా బారిన పడే అవకాశం ఉన్నందున రోగాల బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పుల్లారెడ్డి శ్రీశైలం, గుజ్జరి గోపి,చాంద్ పాషా,కుర్షీదా బేగం, మానస,లక్ష్మమ్మ, కళావతి,అమృతమ్మ ,జంగమ్మ,రాజు,రాము, యాదగిరి, కృష్ణారెడ్డి, పవన్,తదితరులు పాల్గొన్నారు.


## టైగర్ జంగయ్య మాదిగని పరామర్శించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ



**మిడ్జిల్, జులై 25, (జర్నలిస్ట్ డైరీ,) :**
ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మొదటి నుండి ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అత్యంత క్రియాశీలక పాత్ర పోషించిన ఎమ్మార్పిఎస్ నాయకుడు టైగర్ జంగయ్య ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురి కావడం జరిగింది. గత కొన్ని రోజులుగా జడ్చర్ల లోని కృష్ణారెడ్డి హాస్పిటల్ లో డాక్టర్ శ్రీధర్ రెడ్డి దగ్గర చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రోజు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జడ్చర్ల కు వచ్చి టైగర్ జంగయ్య మాదిగని పరామర్శించడం జరిగింది. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్ శ్రీధర్ రెడ్డిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇప్పటివరకు జరిగిన చికిత్సపై ఆరా తీసి, ఆ తర్వాత వైద్యులతో మాట్లాడి ప్రసుత ఆరోగ్య పరిస్థితిని మరియు జరిగిన చికిత్స గురించి తెలుసుకొని త్వరగా కోలుకునేలా వైద్యం అందించాలని కోరడం జరిగింది.అదే విధంగా మనోధైర్యాన్ని కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బచ్చలకూర వినోద్ మాదిగ,కరాటే శ్రీను మాదిగ, లడ్డీ మాదిగ, పడిగళ్ల సురేష్ మాదిగ, గాలి యాదయ్య మాదిగ,బాలు,భీమ్ రాజ్,దశరథం, శ్రీ రాములు, కాశిమ్, గట్టయ్య,గుట్ట విజయ్,విజయ్ కుమార్, శేఖర్,యాదయ్య,సురేష్ కుమార్,రాజు,కృష్ణయ్య,శంకర్ నాయక్, సంపత్, జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## తీదేడు విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేకు వినతి


**అదనంగా రెండు 100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా విజ్ఞప్తి**



**చింతపల్లి, జూలై 25 (జర్నలిస్ట్ డైరీ,)**
చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్కు బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు శనివారం వినతిపత్రం అందజేశారు.గ్రామంలో ప్రస్తుతం ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక లోడ్ పడటంతో తరచూ తక్కువ వోల్టేజ్, విద్యుత్ అంతరాయాలు, ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని వినతిపత్రంలో వివరించారు. దీనివల్ల వ్యవసాయ మోటార్లు సక్రమంగా పనిచేయక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గృహ వినియోగదారులు కూడా విద్యుత్ సరఫరా లోపంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తీదేడు గ్రామానికి అత్యవసరంగా రెండు 100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేసి ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ మౌలిక వసతులను బలోపేతం చేయాలని ఎమ్మెల్యేను కోరారు. సమస్య తీవ్రతను గుర్తించి సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కారం చూపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ వినతిపత్రాన్ని స్వీకరించి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు తెలిపారు.

# బిజినెస్

## ఫుడ్ డెలివరీలోకి ఫ్లిప్‌కార్ట్!




**న్యూఢిల్లీ,**

దేశీయ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ మార్కెట్‌లోకి రావడానికి వాల్‌మార్ట్‌కు చెందిన ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ సిద్ధమవుతున్నది. ఇందులో భాగంగానే వచ్చే నెల రోజుల్లో ఓ పైలట్ ప్రాజెక్ట్‌ను చేపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆ తర్వాతే సాధ్యాసాధ్యాలను పరిశీలించి దేశవ్యాప్తంగా సేవల విస్తరణపై ఓ నిర్ణయం తీసుకుంటామని ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ సీఈవో కల్యాణ్ కృష్ణమూర్తి ఓ ప్రముఖ జాతీయ దినపత్రికకు స్పష్టం చేశారు. ఇదే జరిగితే ఈ రంగంలో ఇప్పటికే ఉన్న జొమాటో, స్విగ్గీ వంటి ప్రధాన సంస్థలకు ఫ్లిప్‌కార్ట్ నుంచి గట్టి పోటీ ఎదురవగలదన్న అంచనాలున్నాయి. కాగా, ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ మార్కెట్‌లో ఇప్పుడున్న పోటీని తట్టుకొని ఓ కొత్త సంస్థ నిలదొక్కుకొనే వీలుందనుకుంటున్నారా? అన్న ప్రశ్నకు కృష్ణమూర్తి బదులిస్తూ.. సరైన ప్రణాళికతో, బలమైన నెట్‌వర్క్, శ్రామిక శక్తితో విజయం లభించగలదన్న ధీమాను వ్యక్తం చేశారు.ఇక గత ఆర్థిక సంవత్సరం దాదాపు 9 బిలియన్ డాలర్లుగా ఉన్న భారతీయ ఫుడ్ డెలివరీ మార్కెట్ విలువ.. 2029-30నాటికి 25 బిలియన్ డాలర్లకు చేరవచ్చని జెఫ్రీస్ అంచనా. జొమాటో, స్విగ్గీల ప్రాబల్యం ఎక్కువగా ఉన్న ఈ రంగంలోకి ర్యాపిడో వోస్లీ, ఓఎన్డీసీ ఆధారిత వేదికలూ వచ్చాయి. ఇక తీవ్రమవుతున్న పోటీ నేపథ్యంలో కస్టమర్లను ఆకట్టుకొనేందుకు 10 నిమిషాల్లోనే డెలివరీ అంటూ స్విగ్గీ బోల్ట్, బ్లింకిట్ బిస్ట్రో, జెప్టో కేఫ్‌ల వంటి సర్వీసులెన్నో పరిచయమయ్యాయి. మొత్తానికి ఫ్లిప్‌కార్ట్ ఎంట్రీ ఆలోచనలు ఇప్పుడు ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ మార్కెట్‌లో మిక్కిలి ప్రాధాన్యతాంశంగా నిలుస్తున్నాయి.

## బంగారం ధరల్లో ఊహించని మార్పులు.. మళ్లీ తగ్గుతున్న ధరలు.. లేటెస్ట్‌గా తులం ఎంతుందంటే..

బంగారం ధరల్లో ఊహించని మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల తగ్గినట్లే తగ్గి ఊరటనిచ్చిన పసిడి ధరలు మళ్లీ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. వెండి ధరలు కూడా అదే బాటలో పయనిస్తున్నాయి. ఈ క్రమంలోనే మళ్లీ ధరలు తగ్గుముఖం పట్టాయి. ముఖ్యంగా.. ఇరాన్-అమెరికా యుద్ధం అంతర్జాతీయంగా కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు.. ముడి చమురు ధరలు పెరుగుతుండటం, తదితర పరిణామాల వల్ల బంగారం, వెండి ధరలు పెరుగుతున్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. కాగా.. సోమవారం నుంచి పెరిగిన ధరలు.. శుక్రవారం కాస్త ఊరటనిచ్చాయి.. శుక్రవారం ఒక్కరోజే.. 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారంపై దాదాపు రూ.1700ల మేర ధర తగ్గింది. తాజాగా కూడా బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి..

**పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ఆధారంగా శనివారం (జులై 25) ఉదయం 6 గంటల వరకు దేశీయంగా బంగారం, వెండి ధరలు ఈ కింది విధంగా ఉన్నాయి.**

24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాముల ధరపై



రూ.10 మేర తగ్గి.. రూ.1,44,320 గా ఉంది.
22 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములపై రూ.10 మేర తగ్గి రూ.1,32,290 గా ఉంది.
వెండి కిలో ధరపై రూ.100 మేర తగ్గి.. రూ.2,34,900 లుగా కొనసాగుతోంది.
అయితే.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.

**ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు..**

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం10 గ్రాముల ధర రూ.1,44,320, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,32,290 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,39,900 ఉంది.
విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,44,320, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,32,290 ఉంది. వెండి కిలో ధర రూ.2,39,900 ఉంది.
ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,44,470, 22 క్యారెట్ల ధర రూ.1,32,440 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,34,900 ఉంది.
ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,44,320, 22 క్యారెట్ల ధర రూ.1,32,290 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,34,900 లుగా ఉంది.
చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,44,320, 22 క్యారెట్ల ధర రూ.1,32,290 ఉంది. వెండి కిలో ధర రూ.2,39,900 ఉంది.
బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,44,320, 22 క్యారెట్ల ధర రూ.1,32,290 ఉంది. వెండి కిలో ధర రూ.2,34,900 లుగా ఉంది.

## బీవోబీ లాభం 1,783 కోట్లు

**న్యూఢిల్లీ,**

ప్రభుత్వరంగ సంస్థ బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీ) నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. జూన్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను బ్యాంక్ రూ.1,783 కోట్ల నికర లాభాన్ని గడించింది. కిందటేడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన లాభంతో పోలిస్తే 48 శాతం క్షీణత కనబరిచింది. యూఏఈకి చెందిన ఎన్ఎంసీ గ్రూపుతో ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించుకోవడానికి ఒకేసారి రూ.5,680 కోట్ల నిధులు చెల్లింపులు జరుపడంతో లాభాల్లో భారీగండి పడిందని బ్యాంక్ సీఈవో, ఎండీ దేబదత్త చంద్ తెలిపారు. సమీక్షకాలంలో బ్యాంక్‌నకు వడ్డీల మీద వచ్చే ఆదాయం రూ.31,091 కోట్ల నుంచి 6.8 శాతం వృద్ధితో రూ.33,211 కోట్లకు చేరుకున్నట్టు బీఎస్ఈకి సమాచారం అందించింది.బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ 2.28 శాతం నుంచి 1.99 శాతానికి దిగిరాగా, నికర ఎన్‌పీఏ 0.60 శాతం నుంచి 0.50 శాతానికి దిగొచ్చాయి. గత త్రైమాసికంలో కొత్తగా రూ.3,422 కోట్ల రుణాలు మొండి బకాయిల జాబితాలోకి చేరాయి. మొండి బకాయిలను పూడ్చుకోవడానికి బ్యాంక్ 643 కోట్ల నిధులను కేటాయించింది. గతేడాది కేటాయించిన రూ.1,967 కోట్ల కంటే ఇది రెండింతలు తక్కువ. బ్యాంక్ గ్లోబల్ బిజినెస్ 15.4 శాతం వృద్ధితో రూ.30,50,457 కోట్లకు చేరాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో టైర్-2 క్యాపిటల్ జారీ చేయనుండటంతో రూ.6 వేల కోట్ల వరకు నిధులు సేకరించాలని బ్యాంక్ సంకల్పించింది.

# స్పోర్ట్స్

## 52 సార్లు 200 ప్లస్.. పొట్టి క్రికెట్‌ను ఏలుతున్న టీమిండియా..!

అంతర్జాతీయంగా పొట్టి క్రికెట్‌ను భారత జట్టు ఏలుతోంది. ఆరంభ సీజన్(2007) టీ20 వరల్డ్‌కప్‌ను.. ఆపై వరసగా రెండుపర్యాయాలు (2024, 2026) విజేతగా నిలిచిన టీమిండియా.. రికార్డుస్థాయిలో రెండొందల స్కోర్లు బాదేసింది. శనివారం జింబాబ్వేపై 219 రన్స్ చేయడం ద్వారా మరే జట్టుకు సాధ్యమవ్వని రికార్డును పట్టేసింది మెన్ ఇన్ బ్లూ. వరసగా మూడు సంవత్సరాలలో 9 సార్లు రెండొందలపైన స్కోర్ చేసిన తొలి జట్టుగా భారత్ చరిత్ర సృష్టించింది.పురుషుల టీ20ల్లో తిరుగులేని శక్తిగా అవతరిస్తోంది టీమిండియా. స్వదేశంలో పొట్టి ప్రపంచకప్ విజయంతో తన ఆధిపత్యాన్ని చాటిన భారత్.. వరసగా ఐర్లాండ్, ఇంగ్లండ్ చేతిలో పొట్టి సిరీస్‌లు కోల్పోయినా మళ్లీ పుంజుకుంది. జింబాబ్వే పర్యటనను విజయంతో ఆరంభించిన శ్రేయాస్ అయ్యర్ సేన రెండో మ్యాచ్‌లో 219 పరుగులు చేసింది. తద్వారా ఈ ఫార్మాట్‌లో అత్యధికంగా 52




సార్లు రెండొందలకు పైగా చేసిన తొలి జట్టుగా టీమిండియా రికార్డు నెలకొల్పింది. దక్షిణాఫ్రికా 29 రెండో స్థానంలో కొనసాగుతోంది.

**ఏడాదిలో ఏకంగా 9 సార్లు**

అంతేకాదు.. ఈ ఫార్మాట్‌లో మరే జట్టుకు సాధ్యంకాని రీతిలో మూడేళ్లలో ఏకంగా ఏడుకు పైగా సందర్భాల్లో 200 ప్లస్ కొట్టిన ఏకైక జట్టు భారతే. తొలిసారిగా 2023లో ఏడుదఫాలు రెండొందలకుపైగా స్కోర్ నమోదు చేసిన టీమిండియా.. 2024లో ఆ సంఖ్యను తొమ్మిదికి పెంచుకుంది. 2026లోనూ అదే జోరు చూపించిన భారత్.. మరో ఐదు నెలలకు ఉండగానే 9 పర్యాయాలు 200 ప్లస్ స్కోర్‌తో ప్రత్యర్థి జట్లను భయపెట్టింది.టీమిండియా అనంతరం పసికూన జపాన్(2024లో) మేటి జట్టైన ఆస్ట్రేలియా(2025లో) మాత్రమే ఒక ఏడాదిలో ఏడుసార్లు డబుల్ సెంచరీ మార్క్ అందుకున్నాయి. రెండుసార్లు ఛాంపియన్లు ఇంగ్లండ్(2022లో), వెస్టిండీస్(2024లో), దక్షిణాఫ్రికా(2022లో)లు ఒక ఏడాది మాత్రమే ఆరు సందర్భాల్లో రెండొందల స్కోర్ నమోదు చేశాయి.

## మెరిసిన ఇషాన్, అభిషేక్.. అయ్యర్ సారథ్యంలో తొలి పొట్టి సిరీస్ కైవసం..!

వరసగా రెండు వైట్‌వాష్‌లను నుంచి తేరుకున్న భారత జట్టు అదిరే ఆటతో టీ20 సిరీస్ పట్టేసింది. జింబాబ్వేను చిత్తుగా ఓడించి మరో మ్యాచ్ ఉండగానే సిరీస్ కైవసం చేసుకుంది టీమిండియా. ఇషాన్ కిషన్(81), తిలక్ వర్మ(60 నాటౌట్) మెరుపులతో ప్రత్యర్థికి భారీ లక్ష్?యన్ని నిర్దేశించిన అయ్యర్ సేన 90 పరుగుల తేడాతో గెలిచింది. 220 పరుగుల ఛేదనలో జింబాబ్వే బ్యాటర్లను ప్రిన్స్ యాదవ్(2-10), అభిషేక్ శర్మ(3-17)లు బెంబేలెత్తించారు. సమిష్టి వైఫల్యంతో ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయిన ఆఫ్రికా జట్టు మరో ఓటమి చవిచూసింది.పొట్టి క్రికెట్‌లో మళ్లీ ఫామ్ అందుకున్న భారత జట్టు టీ20 సిరీస్‌ను కొల్లగొట్టింది. తొలి మ్యాచ్‌లో 7 వికెట్లతో గెలిచిన టీమిండియా రెండో టీ20లోనూ జింబాబ్వేను వణికించింది. రికార్డు స్థాయిలో 52వ సారి రెండొందలకు పైగా కొట్టిన భారత్.. ప్రత్యర్థిని పరిమితం చేసింది. టాపార్డర్ విఫలమైనా బ్యాటుతో రెచ్చిపోయిన ఇషాన్ కిషన్(81), తిలక్ వర్మ(60 నాటౌట్)లు భారీ స్కోరొందించగా.. అనంతరం ప్రిన్స్ యాదవ్(2-10), అభిషేక్ శర్మ(3-17)లు వికెట్ల వేటతో చెలరేగారు. బ్యాటుతో విఫలమైన అభిషేక్.. మూడు వికెట్లు తీయడంతో జింబాబ్వే 129కే ఆలౌటైంది. 90 పరుగుల తేడాతో గెలుపొందిన టీమిండియా మరో మ్యాచ్ ఉండగానే సిరీస్‌ను ఒడిసిపట్టింది.



టీమిండియా నిర్దేశించిన 220 పరుగుల భారీ ఛేదనను జింబాబ్వే దూకుడుగా మొదలెట్టింది. ఓపెనర్లు బెన్నెట్(32), బెన్ కరన్(1)లు దూకుడుగా ఆడినా.. అరంగేట్ర పేసర్ యశ్ ఠాకూర్() తొలి దెబ్బ కొట్టాడు. దంచేస్తున్న బెన్నెట్‌ను ఔట్ చేసి బ్రేకివ్వగా.. ఆ తర్వాతి ఓవర్లోనే కరన్‌ను ప్రిన్స్ యాదవ్(2-10) పెవిలియన్ పంపాడు. బిష్ణోయ్ బౌలింగ్‌లో డియాన్ మైర్స్(12) బౌల్డవ్వగా 58 వద్ద ఆతిథ్య జట్టు మూడో వికెట్ పడింది.
కష్టాల్లో పడిన జట్టును ఆదుకోవాలనుకున్న కెప్టెన్ సికిందర్ రజా(0)ను ప్రిన్స్ డకౌట్‌గా వెనక్కి పంపి జింబాబ్వేను మరింత కష్టాల్లోకి నెట్టాడు. దూబే ఓవర్లో మద్వేరా(2) అయ్యర్ చేతికి చిక్కడంతో ప్రత్యర్థి ఓటమిని ఖాయమైంది. రియాన్ బర్ల్(20)ను తిలక్ ఔట్ చేయడంతో టీమిండియా విజయం మరింత తేలికైంది. బ్యాటుతో తేలిపోయిన అభిషేక్(3-17) బంతితో రాణించగా జింబాబ్వే 129 పరుగులకే కుప్పకూలింది.

**ఇషాన్, తిలక్ విధ్వంసం**

హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో టాస్ ఓడిన భారత జట్టుకు శుభారంభం దక్కలేదు. విధ్వంసక ఓపెనర్ అభిషేక్ శర్మ(8) ఈసారి కూడా నిరాశపరిచాడు. తొలి ఓవర్లోనే రెండు ఫోర్లు కొట్టిన అతడిని ముజరబని పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత 3 ఫోర్లు, ఒక సిక్సర్‌తో రెచ్చిపోయిన వైభవ్ సూర్యవంశీ(20) జింబాబ్వే బౌలర్లను భయపెట్టాడు. కానీ, అదే ఊపులో ఆడబోయి అతడు వికెట్ సమర్పించుకున్నాడు. 29కే రెండు వికెట్లు పడిన వేళ.. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(25), ఇషాన్ కిషన్(81)లు దూకుడుగా ఆడి స్కోర్‌బోర్డును ఉరికించారు. తిలక్ 23 బంతుల్లోనే హాఫ్ సెంచరీ అందుకోగా రింకూ సింగ్(12) విఫలమయ్యాడు. ఇషాన్, తిలక్ విధ్వంసంతో నిర్ణీత ఓవర్లలో టీమిండియా 5 వికెట్ల నష్టానికి 219 పరుగులు చేసింది. జింబాబ్వే బౌలర్లలో ముజరబని, నగవరా, ఎవాన్స్, న్యూమన్, బెన్నెట్‌లు తలా ఒక వికెట్ తీశారు.

## కామన్‌వెల్త్ గేమ్స్‌లో భారత్ బోణీ.. కూరగాయల వ్యాపారి కుమారుడికి కాంస్యం



కామన్వెల్త్ గేమ్స్-2026 లో భారత్ బోణీ కొట్టింది. పారా పవర్‌లిఫ్టర్ జండు కుమార్ దేశానికి తొలి పతకాన్ని అందించాడు. శనివారం జరిగిన పురుషుల హెవీవెయిట్ కేటగిరీ పోటీల్లో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. 72.4 కిలోల బరువున్న జండు కుమార్ తన రెండో ప్రయత్నంలో 190 కిలోల బరువును విజయవంతంగా ఎత్తి పతకాన్ని ఖాయం చేసుకున్నాడు. మూడో ప్రయత్నంలో 196 కిలోలు ఎత్తడంలో స్వల్ప తేడాతో విఫలమయ్యాడు. పోటీల్లో చాలాసేపు ఆధిక్యంలో ఉన్నప్పటికీ చివరికి మూడో స్థానంలో నిలిచి కాంస్యంతో సరిపెట్టుకున్నాడు.బీహార్‌లోని నలందా జిల్లా హర్నాత్ గ్రామానికి చెందిన జండు కుమార్ ప్రస్థానం ఎంతో స్ఫూర్తిదాయకమని చెప్పవచ్చు. ఓ సాధారణ కూరగాయల వ్యాపారి కుమారుడైన జండు.. పుట్టుకతోనే పోలియో బారినపడ్డాడు. అయినప్పటికీ ఎన్నో శారీరక, ఆర్థిక సవాళ్లను అధిగమించి అంతర్జాతీయ క్రీడా వేదికపై నిలిచాడు. ఆసక్తికరంగా జండు క్రీడా జీవితం పవర్‌లిఫ్టింగ్‌తో మొదలుకాలేదు. 2017లో షాట్‌పుట్, డిస్కస్ త్రో అథ్లెట్‌గా కెరీర్ ప్రారంభించి జిల్లా, రాష్ట్ర స్థాయి పతకాలు కూడా సాధించాడు. జిమ్‌లో శిక్షణ తీసుకుంటున్నప్పుడు పవర్‌లిఫ్టింగ్‌పై ఆసక్తి పెంచుకుని ఆ తర్వాత ఈ క్రీడలోకి మారాడు. అయితే అతని ప్రయాణం అంత సులువుగా సాగలేదు. ఉన్నతస్థాయి పోటీలకు అవసరమైన పోషకాహారం కూడా కొనుగోలు చేయలేని దుస్థితిలో జీవనోపాధి కోసం కూరగాయల వ్యాపారం నడిపారు. కనీసం వీల్‌చైర్ కూడా లేని స్థితిలో రోజూ 20 కిలోమీటర్లు ప్రయాణించి స్థానిక మార్కెట్లకు వెళ్లేవాడు. స్నేహితుల వద్ద అప్పు చేసి కొన్న ఈ-రిక్షాతో చేసిన కూరగాయల వ్యాపారం కూడా అప్పట్లో కరోనా మహమ్మారి కారణంగా దెబ్బతిన్నది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో పారాలింపిక్ కాంస్య పతక విజేత రాజిందర్ సింగ్ రహేలు.. జండులోని ప్రతిభను గుర్తించాడు. గాంధీనగర్‌లోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సెంటర్‌లో శిక్షణకు ఆహ్వానించాడు. రాజిందర్ మార్గదర్శకత్వంలో జండు కుమార్ అద్భుతంగా రాటుదేలాడు. 2025 జాతీయ ఛాంపియన్‌షిప్‌లో 205 కిలోలు ఎత్తి జాతీయ రికార్డు సృష్టించాడు. కొద్ది నెలలకే ఖేలో ఇండియా పారా గేమ్స్‌లో 206 కిలోలు ఎత్తి తన రికార్డును తానే బద్దలుకొట్టాడు. ఈ కామన్వెల్త్ పతకానికి ముందు బీజింగ్ ప్రపంచకప్ (2025), ఆసియా ఛాంపియన్‌షిప్ (2026) లలోనూ కాంస్య పతకాలు గెలుచుకుని తన సత్తా చాటుకున్నాడు.


జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక



మత్తెక్కిస్తున్న జాతిరత్నాలు హీరోయిన్

# రామాయణ'కు రికార్డు స్థాయి ప్రమోషన్స్?

-ప్రచారానికే రూ.375 కోట్ల ఖర్చు చేస్తున్నారా..!



భారతీయ సినీ చరిత్రలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న మైథలాజికల్ చిత్రం రామాయణ'పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ రూపొందిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. దాదాపు రూ.4,000 కోట్ల వ్యయంతో రూపొందుతున్న ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయి పల్లవి సీతాదేవిగా, యష్ రావణుడి పాత్రలో నటిస్తున్నారు. మొదటి భాగాన్ని ఈ ఏడాది దీపావళి సందర్భంగా విడుదల చేయాలని, రెండో భాగాన్ని వచ్చే ఏడాది దీపావళికి ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్ర బృందం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రమోషన్స్‌కు సంబంధించిన ఓ వార్త ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న అధికారిక ట్రైలర్ జూలై 24న విడుదల కావాల్సి ఉన్నప్పటికీ, అది అనూహ్యంగా వాయిదా పడింది. ఈ నిర్ణయం వెనుక హాలీవుడ్ దిగ్గజ సంస్థ సోనీ పిక్చర్స్ ప్రపంచవ్యాప్త పంపిణీ హక్కులను దక్కించుకోవడమే ప్రధాన కారణమని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.అంతర్జాతీయ మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకుని హాలీవుడ్ స్థాయిలో గ్రాండ్ మార్కెటింగ్ క్యాంపెయిన్ రూపొందిస్తున్న నేపథ్యంలో, కొత్త ప్రమోషనల్ ప్లాన్‌కు అనుగుణంగా ట్రైలర్ విడుదల తేదీని మార్చినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సమాచారం ప్రకారం, విదేశీ మార్కెటింగ్ కోసం సోనీ పిక్చర్స్ దాదాపు రూ.235 కోట్లు, భారతీయ నిర్మాతలు మరో రూ.140 కోట్లు ఖర్చు చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. మొత్తంగా ప్రచారం, గ్లోబల్ మార్కెటింగ్ కోసం సుమారు రూ.375 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.ఈ సమాచారం అధికారికంగా ధృవీకరించబడనప్పటికీ, ఒకవేళ ఇదే నిజమైతే భారతీయ సినిమా చరిత్రలో ప్రమోషన్స్ కోసం ఇంత భారీ మొత్తం కేటాయించిన తొలి చిత్రంగా 'రామాయణ' రికార్డు సృష్టించే అవకాశం ఉంది. ఈ చిత్రానికి ఆస్కార్ విజేతలు హాన్స్ జిమ్మర్, ఏ.ఆర్. రెహమాన్ కలిసి సంగీతం అందిస్తుండటం ప్రత్యేక ఆకర్షణగా మారింది. అత్యాధునిక ఐమాక్స్ ఫార్మాట్, ప్రపంచ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్, భారీ ప్రొడక్షన్ డిజైన్‌తో ఈ చిత్రాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రూపొందిస్తున్నారు..


# ఆ ఒక్కటి అడగొద్దు!



పూర్తిస్థాయిలో దక్షిణాది సినిమాలపై దృష్టిపెట్టేందుకు ఇటీవలే ముంబయి నుంచి చెన్నైకి షిఫ్ట్ అయింది అగ్ర కథానాయిక శృతిహాసన్. డూడుల్ ఆర్టిస్ట్ శంతను హజారికాతో నాలుగేళ్ల ప్రేమాయణానికి బ్రేకప్ చెప్పిన ఈ భామ ఇప్పుడు సినిమాలే తన ప్రపంచమని చెబుతున్నది. తాజాగా సోషల్‌మీడియాలో అభిమానులతో ముచ్చటించిన ఈ సొగసరి వారు అడిగిన ప్రశ్నలకు ఆసక్తికరమైన సమాధానాలిచ్చింది. పెళ్లెప్పుడంటూ పలువురు అభిమానులు అడిగిన ప్రశ్నలకు 'ఆ ఒక్కటి తప్ప మరేదైనా అడగండి.జవాబు ఇవ్వడానికి సిద్ధం' అంటూ ఫన్నీగా రిప్లై ఇచ్చింది. పదే పదే అదే ప్రశ్న అడగటం ఆపాలని కోరింది. ప్రస్తుతం తన దృష్టి మొత్తం సినిమాల మీదే ఉందని, నటిగా ఇదో కొత్త దశ అని వ్యాఖ్యానించింది. ప్రస్తుతం శృతిహాసన్ తెలుగులో దుల్కర్ సల్మాన్‌తో కలిసి 'ఆకాశంలో ఒక తార' చిత్రంలో నటిస్తున్నది. పవన్ సాదినేని దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది.

# 'చెన్నై లవ్ స్టోరీ'కి బాక్సాఫీస్ దగ్గర అదిరే ఆరంభం..

బుక్‌మైషోలో రికార్డు టికెట్ సేల్స్




టాలీవుడ్‌లో తాజాగా విడుదలైన ప్రేమకథా చిత్రాల్లో 'చెన్నై లవ్ స్టోరీ' ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. యంగ్ హీరో కిరణ్ అబ్బవరం, నటి శ్రీ గౌరీ ప్రియా జంటగా నటించిన ఈ చిత్రానికి దర్శకుడు రవి నంబూరి దర్శకత్వం వహించారు. జాతీయ అవార్డు గ్రహీత సాయి రాజేష్ అందించిన కథతో తెరకెక్కిన ఈ సినిమా విడుదలకు ముందే మంచి అంచనాలు ఏర్పరుచుకోగా, ప్రీమియర్ షోల నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంది. ప్రేమ, భావోద్వేగాలు, కుటుంబ అనుబంధాల నేపథ్యంలో రూపొందిన ఈ సినిమా మొదటి షో నుంచే పాజిటివ్ టాక్‌ను అందుకుంది. ముఖ్యంగా కిరణ్ అబ్బవరం నటన, శ్రీ గౌరీ ప్రియా సహజమైన అభినయం, భావోద్వేగ సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయని సినీ అభిమానులు సోషల్ మీడియాలో అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.ఈ పాజిటివ్ టాక్ ప్రభావం ఆన్‌లైన్ టికెట్ బుకింగ్స్‌లో కూడా స్పష్టంగా కనిపిస్తోంది. ప్రముఖ టికెటింగ్ ప్లాట్‌ఫామ్ బుక్‌మైషోలో విడుదలైన మొదటి రోజే 1.5 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడుపోవడం విశేషంగా మారింది. విడుదల రోజునే ఇంత భారీ స్థాయిలో టికెట్ సేల్స్ నమోదు కావడం సినిమా క్రేజ్‌ను ప్రతిబింబిస్తోందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇక రెండో రోజు కూడా బుకింగ్స్ అదే జోరుతో కొనసాగుతున్నట్లు సమాచారం. వీకెండ్ సెలవులు కూడా కలిసి రావడంతో కుటుంబ ప్రేక్షకులు, యువత పెద్ద సంఖ్యలో థియేటర్లకు వచ్చే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అదే జరిగితే తొలి మూడు రోజుల్లో సినిమా బాక్సాఫీస్ వద్ద మరింత బలమైన వసూళ్లు నమోదు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ చిత్రానికి సంగీత దర్శకుడు మణిశర్మ అందించిన పాటలు, నేపథ్య సంగీతం మరో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. భావోద్వేగ సన్నివేశాలను మరింత బలంగా నిలబెట్టడంలో ఆయన సంగీతం కీలక పాత్ర పోషించిందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. ఎస్‌కేఎన్ మరియు సాయి రాజేష్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద విజయవంతమైన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. తొలి రోజు స్పందనను బట్టి చూస్తే, 'చెన్నై లవ్ స్టోరీ' కిరణ్ అబ్బవరం కెరీర్‌లో మరో విజయవంతమైన చిత్రంగా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. వీకెండ్ ముగిసే నాటికి ఈ సినిమా కలెక్షన్లు మరింత పెరిగే అవకాశముందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.

# జెట్ స్పీడ్.. నెల రోజుల్లోపే 'ది ప్యారడైస్' విలన్ సినిమా కంప్లీట్..!




కిల్ సినిమాతో సూపర్ పాపులారిటీ సంపాదించాడు రాఘవ్ జుయల్. ఈ టాలెంటెడ్ యాక్టర్ న్యాచురల్ స్టార్ నాని నటిస్తోన్న ది ప్యారడైస్‌లో విలన్‌గా కనిపించబోతున్నాడని తెలిసిందే. అయితే ఈ మూవీ కంటే ముందు రాఘవ్ జుయల్ హిందీ ప్రాజెక్ట్ 'భాయ్ తేరా స్టార్ హై' సినిమాలో హీరోగా కనిపించబోతున్నాడు. ఈ మూవీలో పాపులర్ డిజిటల్ కంటెంట్ క్రియేటర్ నిహారిక ఎన్ఎం ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.కాగా బాలీవుడ్ హంగామాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో డైరెక్టర్ కమ్ ప్రొడ్యూసర్ వివేక్ అగర్వాల్ ఆసక్తికర విషయం ఒకటి షేర్ చేసుకున్నారు. రాఘవ్ జుయల్ హీరోగా నటించిన భాయ్ తేరా స్టార్ హై సినిమాను కేవలం నెలలోపై షూట్ చేశారట. సినిమా మొదలవ్వగానే విస్తృతమైన వర్క్‌షాప్‌లను నిర్వహించామని.. ప్రతీ ఒక్క యాక్టర్ తమ లైన్స్‌ను ముందస్తుగానే నేర్చుకుని ప్రిపేర్ అవడం వల్లే సినిమా షూటింగ్‌ను త్వరగా పూర్తి చేసే అవకాశం దొరికిందని అన్నాడు. తాను ఓ పెద్ద సూపర్‌స్టార్ అవుతానని భ్రమల్లో బతికే ఒక యాక్టర్ చుట్టూ తిరిగే కథాంశంతో తెరకెక్కుతోంది 'భాయ్ తేరా స్టార్ హై'. కానీ అతడు మాత్రం ఓ బ్యాడ్ నటుడిగా ఉండిపోతాడు. సంజయ్ కపూర్ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తున్నాడు. వచ్చే వారం ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ది ప్యారడైస్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తుండటం.. అది కూడా నానితో ఫైట్ చేయబోతుండటంతో అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి.

# 40కోట్లతో విల్లా కొనుగోలు



దక్షిణాది లేడీ సూపర్‌స్టార్‌గా అభివర్ణించే నయనతార ప్రస్తుతం ఎనిమిది సినిమాలతో బిజీగా ఉంది. కథానాయికగా కెరీర్ మొదలుపెట్టి ఇరవై మూడేండ్లు గడుస్తున్నా ఆమెకున్న క్రేజ్ ఏమాత్రం తగ్గడం లేదు. ఒక్కో సినిమాకు 15కోట్ల వరకూ రెమ్యునరేషన్ అందుకుంటూ దక్షిణాదిలోనే అగ్రస్థానంలో కొనసాగుతున్నది. తాజాగా నయనతార చెన్నైలోని పోయెస్ గార్డెన్ ఏరియాలో 40కోట్ల ఖరీదైన విల్లాను కొనుగోలు చేసింది.రజనీకాంత్, ధనుష్‌తో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు నివసించే పోయెస్ గార్డెన్‌లో నయనతార ఇల్లు కొనుగోలు చేయడం చెన్నై సినీవర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. త్వరలో కుటుంబంతో కలిసి నయనతార ఈ ఇంటిలోకి మారబోతున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఆమె యశ్ 'టాక్సిక్'తో పాటు బాలీవుడ్‌లో సల్మాన్‌ఖాన్‌తో కలిసి ఓ చిత్రంలో నటిస్తున్నది. నయనతార తాజా చిత్రం 'హాయ్' ఆగస్ట్ 14న విడుదలకు సిద్ధమవుతున్నది.

Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s SRI DIVYA PRINTERS, Plot No. 33 & 34, 2nd Floor, Vasthu Colony, LB Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10. Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana - 500035. EDITOR: SITARALLA SRIRAMULU , RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465